



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | గుంటూరు | సంచిక : 263 | శనివారం 14 మార్చి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## మహిళల నెలసరి సెలవుల పిటిషన్‌కు నో

- కొట్టివేసిన సుప్రీంకోర్టు...
- వారి ఉపాధిపై తీవ్ర ప్రభావం

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

మహిళలకు తప్పనిసరి నెలసరి సెలవుల పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఈ చట్టం మహిళల

- మిగతా 2లో..

## కర్ణాటక కాంగ్రెస్‌లో కలకలం

- 25 మంది ఎమ్మెల్యేల రహస్య భేటీ!
- పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఎమ్మెల్యేల ఆందోళన
- సీఎల్పీ సమావేశానికి 50 మందికి పైగా ఎమ్మెల్యేల గైర్హాజరు
- సీఎం మార్పు ఊహాగానాలు.. తెరపైకి డీకే శివకుమార్ పేరు
- ఢిల్లీలో ఖర్గేతో డీకే భేటీలతో మరింత పెరుగుతున్న ఉత్కంఠ

బెంగళూరు - సూర్య వాస్తవం




కర్ణాటక కాంగ్రెస్‌లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు జోరందుకున్న తరుణంలో 25 మందికి పైగా సీనియర్ ఎమ్మెల్యేలు గురువారం రాత్రి బెంగళూరులో రహస్యంగా సమావేశం కావడం తీవ్ర చర్చనీయాంశమైంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విధానసౌధలో కేబినెట్ సమావేశం నిర్వహిస్తున్న సమయంలోనే, మరోవైపు ఓ ప్రైవేట్ హోటల్‌లో ఈ భేటీ జరగడం గమనార్హం. దీనికి ఒకరోజు ముందు జరిగిన

- మిగతా 2లో..

## చట్టాలు చేసేది వారే.. అడ్డుకునేది వారే

- గాంధీని చంపిన వారు కూడా నీతులు చెబుతున్నారు
- పేదలకి అన్యాయం జరగనివ్వం
- నదీ పరివాహక ప్రాంతంలోనే పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తాం
- విమర్శలు మాని... సలహాలివ్వండి
- శాసనసభలో చర్చిద్దాం
- మెజారిటీ ఆలోచనలతోనే ముందుకెళ్దాం
- 'మూసీ ఇన్వైట్స్'లో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ - సూర్య వాస్తవం

నదుల పరిరక్షణ కోసమంటూ పార్లమెంటులో చట్టాలు చేసిన వారే రాష్ట్రంలో అవి అమలు కాకుండా అడ్డుకుంటున్నా రని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విమర్శించారు. రాష్ట ప్రభుత్వం ఆధ్వర్యంలో

- మిగతా 2లో..

## ఐఎస్ఎతో రైతుల ఆదాయం పెంచుతాం

-- యుద్ధంతో ఎగుమతులకు ఆటంకం
-- సంక్షోభ నివారణకు మంత్రుల కమిటీ : ముఖ్యమంత్రి చంద్రబాబు
-- మూడో విడత పిఎం కిసాన్- అన్నదాతా సుఖీభవ నిధులు జమ



గన్నవరం - సూర్య వాస్తవం

ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. రైతుల ఆదాయం పెంచేందుకు సరైన సలహాలిచ్చే బాధ్యత ఐఎస్ఎ

- మిగతా 2లో..



## గిరిపుత్రుల మధ్య జనసేన ఆవిర్భావ దినోత్సవం

2

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఏపీఐఐసీ భూములతో రుణాలు

- 22-ఎ జాబితా నుండి తొలగింపు
- మంత్రిమండలి సమావేశంలో ఆమోదం
- కడప స్టీల్ కోసం జిందాల్‌కు 424 ఎకరాలు
- హెరిటేజ్ ఫుడ్స్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలు



అమరావతి - సూర్య వాస్తవం

ఎపిఐఐసికి కేటాయించిన భూములను నిషేధిత ఆస్తుల జాబితా (22-ఎ) నుండి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ సమావేశ నిర్ణయాలను మీడియాకు వివరించిన రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖమంత్రి కొలుసు పార్ధసారధిఈ విషయం తెలిపారు. ఈ భూముల్లో పరిశ్రమలు స్థాపిస్తున్న వారు తమ ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందలేకపోతున్నారని, అందువల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఎపిఐఐసికి కేటాయించిన దాదాపు 75వేల ఎకరాల భూములు రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22-ఎ కింద నిషేధిత ఆస్తుల జాబితాలోనే కొనసాగుతున్నాయని తెలిపారు. దీనివల్ల . అధికారికంగా భూ కొనుగోలు, లీజు ఒప్పందాలు చేసుకోవడానికి వీలుపడకపోవడంతో పాటు పరిశ్రమల నిర్మాణం పూర్తయ్యాక కూడా యాజమాన్య హక్కులపై అనిశ్చితి నెలకొంటోందని పేర్కొన్నారు. ఎలాంటి అభ్యంతరాలు లేని 66,157 ఎకరాల ఎపిఐఐసి భూములను సెక్షన్ 22-ఎ నిషేధిత జాబితా నుంచి తక్షణమే తొలగించడానికి గ్రీన్ సిగల్ ఇచ్చామన్నారు. పరిశ్రమల నిర్మాణం పూర్తయిన తర్వాత మరో 3,803 ఎకరాలను షరతులతో ఈ జాబితా నుంచి తొలగించనున్నారని పేర్కొన్నారు . వీటికి అదనంగా సుమారు 51,603 ఎకరాల ప్రభుత్వ, ఇతర భూములను నేరుగా ఎపిఐఐసి పేరుపై రెవెన్యూ రికార్డుల్లో మార్చేందుకు ఒకేసారి అనుమతి మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో పారిశ్రామికవేత్తలకు లైన్ క్లియర్ అవ్వడమే కాకుండా, బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకుని ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయడానికి వీలవుతుందని పేర్కొన్నారు.

ఎపి ముఖ్యమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్

- మిగతా 2లో..



## బడి భోజనంలో తేడాలొస్తే కఠిన చర్యలు

- మంత్రి నారా లోకేశ్ సీరియస్ వార్నింగ్

అమరావతి - సూర్య వాస్తవం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో రుచి, శుచి, నాణ్యత లేదా పోషక విలువలు తగ్గితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా హెచ్చరించారు. అపర అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరుతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకంపై కుట్రలు చేసినా, నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన ఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం తారక రామానగర్ లోని మండల పరిషత్ పాఠశాలలో భోజనం

- మిగతా 2లో..

# కర్ణాటక కాంగ్రెస్‌లో కలకలం

(మొదటిపేజీ తరువాయి)
కాంగ్రెస్ శాసనసభాపక్ష (జుగ్రా) సమావేశానికి 50 మందికి పైగా ఎమ్మెల్యేలు గైర్హాజరైన నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజా భేటీలో, గత కొన్ని నెలలుగా పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటోందని, అంతర్గత విభేదాలు ఇలాగే కొనసాగితే రాబోయే రెండేళ్ల పాలనతో పాటు 2028 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇటీవల కర్ణాటక పీసీసీ చీఫ్‌గా ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా డీకే శివకుమార్ ఇచ్చిన విందు, ఆయన వర్గం బలప్రదర్శనగా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, తన రాజకీయ భవిష్యత్తుపై డీకే శివకుమార్ మాట్లాడుతూ, "నాపై నాకు నమ్మకం ఉంది, విధి ఏది రాసిపెడితే అది సరైన సమయంలో జరుగుతుంది" అని వ్యాఖ్యానించడం నాయకత్వ మార్పు చర్చకు మరింత బలాన్నిచ్చింది.

గత కొంతకాలంగా ఆయన పలుమార్లు ఢిల్లీకి వెళ్లి పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో భేటీ అవుతుండటంతో, కర్ణాటకలో నాయకత్వ మార్పు త్వరలోనే ఉండొచ్చని రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ వరుస పరిణామాలు సిద్ధరామయ్య ప్రభుత్వ స్థిరత్వంపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి.

# మహిళల నెలసరి సెలవుల పిటిషన్‌కు నో

(మొదటిపేజీ తరువాయి)
ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, మహిళలను ఎవరూ నియమించుకోరని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. పనిచేసే మహిళల్లో ఈ చట్టం తాము పురుషుల కంటే తక్కువ అనే మానసిక భయం లేదా అభిప్రాయాన్ని కలిగిస్తుందని తెలిపారు. మహిళలకు తప్పనిసరి రుతుక్రమ సెలవులు మంజూరు చేసేందుకు అవసరమైన నిబంధనలను రూపొందించాల్సిందిగా రాష్ట్రాలను ఆదేశించాలని కోరుతూ న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు పైవిధంగా స్పందించింది. అవగాహన కల్పించడం, పరిశుభ్రత గురించి తెలియజేయడం వేరు కానీ.. సెలవులను తప్పనిసరి చేస్తూ చట్టం చేస్తే మహిళలను ఎవరూ నియమించుకోరని పిటిషనర్‌ను సుప్రీం హెచ్చరించింది. మహిళలను తక్కువ చేసి మాట్లాడతారని, రుతుక్రమాన్ని చెడుగా పేర్కొంటారని తెలిపింది.

2013లో విజయన్ ప్రభుత్వం కేరళలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లోని మహిళా విద్యార్థులకు నెలసరి సెలవులు మంజూరు చేసిందని సీనియర్ న్యాయవాది ఎం.ఆర్.షంషాద్ హైలెట్ చేశారు. ఈ నిర్ణయం లింగ-సమసమాజాన్ని సాకారం చేసుకోవాలనే నిబద్ధతలో భాగమని విజయన్ తెలిపారన్నారు. ప్రయివేట్ కంపెనీలు కూడా ఇటువంటి సడలింపులు ఇచ్చాయని ఎం.ఆర్.షంషాద్ పేర్కొన్నారు. అయితే ఇవి స్వచ్ఛంద చర్యలు అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. మీరు చట్టంలో తప్పనిసరి అని పేర్కొన్న వెంటనే మహిళలకు ఎవరూ ఉద్యోగాలు ఇవ్వరని తెలిపారు. ఎవరూ వారిని న్యాయవ్యవస్థ లేదా ప్రభుత్వ ఉద్యోగాల్లోకి తీసుకోరని, వారి కెరీర్ ముగుస్తుందని అన్నారు.

# గిరిపుత్రల మధ్య జనసేన ఆవిర్భావ దినోత్సవం

**అమరావతి - సూర్య వాస్తవం**

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను గిరిపుత్రుల మధ్య నిర్వహించుకోవాలని పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నిర్ణయించారని ఆ పార్టీ పేర్కొంది. పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు ఆయన గ్రామ స్థాయిలో జరిగే వేడుకల్లో స్వయంగా పాల్గొననున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. పాడేరు నియోజకవర్గం, నందిగరువు గిరిజన గ్రామంలో ఈ వేడుకలను శనివారం నిర్వహించనున్నట్లు తెలిపింది. తొలుత పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓనూరు జంక్షన్ వద్ద జనసేన జెండాను ఆవిష్కరిస్తారని పేర్కొంది. అనంతరం ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ తదితర పథకాల ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో చేపట్టిన రోడ్ల నిర్మాణం పనులను పరిశీలిస్తారని వెల్లడించింది. పిఎం జన్ మన్ పథకం నిధులతో ఓనూరు జంక్షన్ నుంచి నందిగరువు గ్రామం వరకు నిర్మించిన 2.4 కిలోమీటర్ల రహదారిని కాలి నడకన పరిశీలిస్తారని తెలిపింది. నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేస్తూ, మార్గమధ్యంలో గిరిజనులతో మమేకం అవుతారంది. అనంతరం అడవితల్లి బాట కార్యక్రమం ద్వారా నిర్మాణం పూర్తయిన రోడ్లను ఉప ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని, నందిగరువు గ్రామ ప్రజలతో నిర్వహించే మాటా-మంతి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపింది. అనంతరం గిరిజనులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తారని వెల్లడించింది.

# బడి భోజనంలో తేడాలొస్తే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)
బాగాలేదంటూ ఆ స్కూల్ హెడ్మాస్టర్ జాన్ స్వయంగా విద్యార్థులను తప్పుదోవ పట్టించి, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన ఘటనపై అధికారులు మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన లోకేశ్, ఇలాంటి కుట్రపూరిత ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. మన పిల్లలకు పెట్టే భోజనంపై ఎంత శ్రద్ధ తీసుకుంటామో, ప్రభుత్వ బడుల్లోని పిల్లల విషయంలో అంతకంటే ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం అమలులో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. భోజనం సిద్ధమయ్యాక, విద్యార్థులకు వడ్డించడానికి ముందుగా ప్రతిరోజూ ఒక టీచర్ తప్పనిసరిగా రుచి చూడాలని, నాణ్యతను నిర్ధారించాలని స్పష్టం చేశారు. పథకంలో సమూల మార్పుల కోసం, రాష్ట్రవ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచేందుకు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. వారానికి ఒకరోజు స్థానిక ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని ఏదో ఒక పాఠశాలను సందర్శించి, పిల్లలతో కలిసి భోజనం చేయాలని కోరారు. దీనివల్ల లోటుపాట్లుంటే వెంటనే సరిదిద్దుకోవడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు. భోజనం నాణ్యతపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను, ఫిర్యాదులను నేరుగా 'లీప్' యాప్ ద్వారా తెలియజేయవచ్చని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత లేదా రాజకీయ ప్రయోజనాల కోసం పథకంపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# చట్టాలు చేసేది వారే.. అడ్డుకునేది వారే

(మొదటిపేజీ తరువాయి)
శుక్రవారం హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణా హోటల్‌లో మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్సైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూసీ అభివృద్ధి పనుల్ని బాధ్యతాయుతంగా చేపడుతున్నామనీ, దీనికోసం రెండేండ్లుగా నిపుణులు, అధికారులతో ప్రతి అంశాన్నీ కూలంకషంగా పరిశీలించామన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి కొంత మంది తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, మరికొంత మంది సరైన సమాచారం లేకపోవడంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

"గాంధీని చంపిన వారు కూడా నీతులు చెబుతున్నారు మెజారిటీ ఆలోచనలతోనే ముందుకెళ్దాం చారిత్రక ప్రాజెక్ట్‌కు అందరూ సహకరించండి" అని ప్రజలకు సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా నదీ పరీవాహకంలోని నగరాలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అదే విధంగా హైదరాబాద్ నగరాన్ని కూడా తీర్చిదిద్దుతామని అన్నారు. ఇప్పటికే పునరుజ్జీవ ప్రాజెక్టుతో ప్రభావితమయ్యే ప్రజల వివరాలు సేకరించామని తెలిపారు. అలాంటి వారు దాదాపు 10 వేల మంది ఉన్నారనీ, వారికి అత్యధిక పరిహారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ప్రపంచ పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకుని నగరాన్ని సురక్షిత నగరంగా మార్చాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. దీనిపై విమర్శలు చేయడం మానుకోవాలనీ, సూచనలు, సలహాలిస్తే స్వీకరిస్తామని స్పష్టం చేశారు.

శాసనసభలో దీనిపై చర్చిస్తామని ఆయన ప్రకటించారు. రాజకీయ విబేధాలు ఉన్నంత మాత్రాన పాలసీలన్నింటినీ ఏకపక్షంగా వ్యతిరేకించడం సరికాదని సీఎం హితవు ప్రతిపక్షాలకు పలికారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ముఖ్యమంత్రులుగా పని చేశారనీ, వారిలో కొందరే గుర్తున్నారని తెలిపారు. నిజాం లేకపోయినా ఆయన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నామంటే ఆయన చేసిన పనులే కారణమన్నారు. మూసీ నీళ్లు కాలుష్యం స్థాయి దాటి విషంగా మారి నల్లగొండ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడంతో పాటు మూసీ నదిని జీవనదిలా మార్చేందుకు 20 టీఎంసీల గోదావరి జలాలను తరలించే పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ నీటి వాటాలో 2.5 టీఎంసీల నీరు నిరంతరం మూసీ నదిలో ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. మిగిలిన 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీరుస్తామని స్పష్టంచేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టంచేశారు. పాతబస్తీలో మెట్రోరైల్ నిర్మాణం కోసం రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.. "నిజాంలు హైదరాబాద్‌ను, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నిర్మించారు. వందేండ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. హైడ్రా తెచ్చినప్పుడు ఆందోళన చెందిన ప్రజలే ఇప్పుడు హర్షాతిరేకలు వ్యక్తం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేదలను రెచ్చగొడుతున్న వారు ఆ ప్రాంతంలో నివసిస్తారా? అని ఆయన ప్రశ్నించారు. గతంలో నిజాం చేసిన దాంట్లో 10 శాతం కూడా చేయొద్దా? అని ప్రశ్నించారు. మానవ తప్పిదాల కారణంగా మూసీ మురికి కూపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పేదలకు అన్యాయం జరగనివ్వబోమని హామీనిచ్చారు. నిరాశ్రయులను కానివ్వబోమని చెప్పారు.

**సంపాదన నా కోసం కాదు...**

'ఏం సంపాదించినా ఇక్కడే వదిలేసి పోవాలి. మంచి ఇక్కడే. చెడు ఇక్కడే. పైకి తీసుకుపోగలిగే మార్గాలేవి లేవు. నేను మంచికి ప్రతినిధిగా ఉండాలనుకుంటున్నాను. దేవుడు ఇచ్చిన అవకాశాన్ని వృధా చేసుకోను. నేను ప్రాక్టీసింగ్ హిందువును. హిందూ మతాన్ని విశ్వసిస్తాను అంటే కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతాను. ఇతర మతాలను గౌరవిస్తాను. ప్రకృతి కంటే మనం గొప్పవారం కాదు. అందరికి ఇండ్లు ఇస్తాం. పేదవారు నాకు శతృవులు కాదు. నాకు ఫాం హౌజ్ లేదు. ప్రభుత్వ బడిలో చదువుకున్న వాణ్ని.. పేదలతోనే ఉంటున్నవాణ్ని. పభుత్వం రియల్ ఎస్టేట్‌తోపాటు అన్ని రకాల టూరిజాలను ప్రోత్సహిస్తుంది. అది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకే. అయితే ప్రభుత్వం చేస్తున్న మంచి కంటే మాటల్లో విషం, చూపుల్లో పగతో వ్యతిరేక ప్రచారమే సామాజిక మాధ్యమాల్లో ఎక్కువగా ఉంటున్నది. దాన్ని మీరంతా తిప్పికొట్టాలి...' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రకృతిని కాపాడుకుందామా? కాలానికి వదిలేద్దామా? అనేది తేల్చుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు మూసీ పునర్జీవ ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నర్సింహారెడ్డి మాస్టర్ ప్లాన్‌పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి జహంగీర్‌తో పాటు సీపీఐ నేతలు పాల్గొన్నారు.

# ఐఎస్ఎంతో రైతుల ఆదాయం పెంచుతాం

(మొదటిపేజీ తరువాయి)
తీసుకుంటుందన్నారు. రైతులు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల వైపు వెళ్లాలని సూచించారు. యుద్ధం కారణంగా మన పంటలు, కొన్ని ఉత్పత్తుల ఎగుమతులకు ఇబ్బందులు వస్తున్నాయన్నారు. వీటిని అధిగమించేందుకు మంత్రుల కమిటీ వేశామని తెలిపారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం సూరంపల్లి మామిడి తోటలో ప్రజా వేదిక సభలో 'పిఎం కిసాన్-అన్నదాతా సుఖీభవ' మూడో విడత నిధులను రైతుల ఖాతాలో ఆన్‌లైన్ ద్వారా శుక్రవారం చంద్రబాబు జమచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షోభ సమయంలో జాగ్రత్తగా వ్యహరించాలన్నారు. దుబారు, గల్ఫ్ దేశాలకు గుడ్లు, సీమ అరటి తదితర ఉత్పత్తుల ఎగుమతులు నిల్చిపోయాయన్నారు. దీంతో, ఆయా ఉత్పత్తుల ధరలు తగ్గి రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. యుద్ధం కారణంగా గ్యాస్ సమస్య కూడా వచ్చిందన్నారు. ప్రపంచంలోని సాంకేతికతను, విజ్ఞానాన్ని రైతులకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఆక్వా సాగులో ఆధునీకరణ పద్ధతులను తీసుకొస్తున్నామని తెలిపారు. విజన్ 2047లో వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నామని, అగ్రి టెక్నాలజీ ఉపయోగిస్తున్నామని వివరించారు. అన్నదాతా-సుఖీభవ కింద రాష్ట్రంలో 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో మూడు విడతలుగా రూ.8,935 కోట్లు జమ చేశామని తెలిపారు. మూడు విడతల్లో ఒక్కో రైతు ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్రం రూ.6 వేల చొప్పున మొత్తం రూ.20 వేలు అందజేశామన్నారు.

**మల్లవల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్**

పంటల ఎగుమతి, ప్రాసెస్‌కు మల్లవల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి నీరందిస్తామన్నారు. సీజన్‌కు ముందే పంటల దిగుబడి వచ్చేలా మే 15 నాటికే రైతులు నారుమళ్లు వేసుకోవాలని, వర్షపు నీటితోనే ఖరీఫ్ పూర్తి చేయాలని సూచించారు. రబీ పూర్తయ్యాక సైతం రిజర్వాయర్లలో 75 శాతం నీటి నిల్వలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాల్వలు, డ్రెయిన్లలో నీటి సమస్య తలెత్తకుండా పూడిక తీతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎక్కువ వర్షాలు కురిసినా పంటలు ముంపునకు గురికాకుండా చూస్తామని, ఆయకట్టు చివరి భూములకూ నీరు ఇచ్చే బాధ్యత తీసుకుంటామని అన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, మార్కెటింగ్ వంటి అంశాల్లో ప్రతి రైతుకూ ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు మామిడి, అరకు కాఫీ, గుంటూరు మిర్చి, పామాయిల్ వంటి ప్రత్యేక పంటలను ప్రోత్సహిస్తామని తెలిపారు.

**ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ**

ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఈ ప్రాంతంలో ఆక్వా సాగును కూడా విస్తృతం చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ముఖ్యంగా ఆక్వా రైతులకు రాయితీ ఇవ్వలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1.50లకే యూనిట్ విద్యుత్ ఇస్తున్నామని, ఇప్పటివరకు రూ.810 కోట్ల మేర ఆక్వా రైతులకు రాయితీగా అందించామని తెలిపారు. 25,187 మంది రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశామన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఐదు సూత్రాలను అమలు చేస్తోంది. రిజర్వాయర్లలో ప్రస్తుతం 65 శాతం నీరు నిల్వ ఉందని, దీనిని 75 శాతానికి పెంచుతామన్నారు. దీనివల్ల ఖరీఫ్ పూర్తయ్యాక రబీకి కూడా నీరు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. రిజర్వాయర్ల నీటితో రబీకి సిద్ధపడవచ్చని తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కె.అచ్చెన్నాయుడు, ప్రభుత్వ చీఫ్ విప్, గన్నవరం

# ఏపీఐఐసీ భూములతో రుణాలు

(మొదటిపేజీ తరువాయి)
ప్రోగ్రామ్(ఎపి-సిఎంఇజిపి) పేరుతో ప్రతిపాదిత పథకానికి ఆమోదం తెలిపామని వెల్లడించారు. ఈ పథకం కింద దాదాపు 3,500 మంది మైక్రో ఎంటర్‌ప్రెన్యూర్లకు వారి తయారీ కార్యకలాపాలకు రూ.300కోట్ల ఆర్థిక సాయం అందించనున్నట్లు వివరించారు. ఈ పథకం ద్వారా 17వేల మందికి ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా వేశారు. కేంద్రప్రభుత్వం రూపొందించిన నీటి సవరణ చట్టం-2024ను అసెంబ్లీలో తీర్మానం ద్వారా ఆమోదించేందుకు పెట్టిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్‌కు తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని కాశీపెంట గ్రామంలో ఉన్న ప్రస్తుత మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ టెక్నాలజీ అప్‌గ్రేడేషన్ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు మంజూరు చేసేందుకు సంబంధించిన కొర్రిజెండమ్‌కు ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్యాకేజ్ 63లో రూ.23.47కోట్లు, 63లో రూ.24.51కోట్ల ఎక్కువ అయ్యే అదనపు ఖర్చుకు ఆమోదం తెలిపామన్నారు. వాణిజ్య పనులు శాఖలో తిరుపతి, విజయవాడ, విశాఖపట్నంలో మూడు అప్పిలేట్ కార్యాలయాల పరిధిని నోటిఫై చేసేందుకు ఆమోదం తెలిపినట్లు వివరించారు. రాష్ట్రంలో రాష్ట్రవ్యాప్తంగా 30 వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు('సఖి నివాస్ పథకం') అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అటవీ హక్కుల పట్టా ఉన్న ఎస్టిలకు డ్రిప్ ఇరిగేషన్‌పై 100శాతం సబ్సిడీ, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌పై 90శాతం సబ్సిడీ సాచురేషన్ మోడ్‌లో విస్తరణకు ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. అమరావతిలోని నీరుకొండ గ్రామంలో ఇపిసి కాంట్రాక్ట్ పద్ధతిలో 'తెలుగు కల్చర్ సెంటర్' నిర్మాణ పనులకు జిఎస్టి, ఇతర నిబంధనలతో కలిపి రూ.119.27కోట్ల మొత్తానికి పరిపాలన ఆమోదం తెలిపామన్నారు. రాజధానిలో ప్రభుత్వ కాంప్లెక్స్ పరిధిలో వివిధ పనులకు రూ.2316.68కోట్లకు పరిపాలన ఆమోదం ఇచ్చామన్నారు. ఎపిఎస్పిలోని వివిధ బెటాలియన్లలో పనిచేస్తున్న 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా స్థాయిని పెంచామని చెప్పారు. నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 3వేల నివాస ప్రాంతాలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌డిఎస్ గ్రాంట్ కింద తొలుత ప్రారంభించిన సాక్సి/ ఎన్ఐడిఎ/ ఎన్ఎబిఎఫ్ఐడి/పుర్వోదయం పథకం/ జెజెఎం ద్వారా నిధులు సమకూర్చుకునేందుకు రూ.1814.71కోట్ల పనులను ఆమోదించామన్నారు.

**భూ కేటాయింపులు ఇలా...**

కడప జిల్లా జమ్మలమడుగు మండలంలోని వేమగుంట పల్లి, సున్నాపురల్లపల్లి, పెద్దదండ్లూరు, కోతకుంటపల్లి, తుగుట్లపల్లి గ్రామాల్లో 424.45 ఎకరాల ప్రభుత్వ భూమిని స్టీల్‌ప్లాంట్ స్థాపన కోసం జిందాల్ స్టీల్ సంస్థకు రూ.21కోట్లకు కేటాయించేందుకు ఆమోదం తెలిపామన్నారు. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం గ్రామంలో 0.86 ఎకరాల భూమిని సిఎస్ఆర్ ఆస్పత్రి స్థాపన కోసం సెయిల్ ఎనర్జీ కంపెనీకి రూ.27.95లక్షలకు కేటాయించామని తెలిపారు సిఆర్‌డిఎ ప్రాంతంలోని వివిధ సంస్థలకు భూమి కేటాయింపులకు సంబంధించిన మంత్రుల బృందం 24వ సమావేశం ప్రతిపాదనలను ఆమోదించామన్నారు. కేంద్రీయ విద్యాలయాలకు పలు చోట్ల భూములను కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రాఘవపురం గ్రామంలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని, ఏలూరు జిల్లా నూజివీడు టౌన్ అండ్ మండలంలోని 7 ఎకరాల ప్రభుత్వ భూమిని, శ్రీకాకుళం జిల్లా పలాస మండలం పురుషోత్తపురం గ్రామంలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఉచితంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ న్యూ ఢిల్లీకి ఉచితంగా కేటాయించేందుకు ఆమోదం.




## ఉచిత క్యాన్సర్ టీకా
# బాలికలకు ఓ వరం

### - సద్వినియోగ పరుచుకోవాలని ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి



**రాయదుర్గం-సూర్య వాస్తవం :** మహిళలను వేధిస్తున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) మహమ్మారిని తరిమి కొట్టేందుకు ప్రభుత్వం నడుం బిగించిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం సర్వైకల్ క్యాన్సర్ టీకా మందు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 15 ఏళ్ల లోపు బాలికలకు ఉచిత హెచ్ పి వి టీకా పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. ?సాధారణంగా బయట మార్కెట్‌లో దాదాపు రూ.10వేల వరకు ధర పలికే ఈ ఖరీదైన వ్యాక్సిన్‌ను, పేద మరియు మధ్యతరగతి బాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పూర్తి ఉచితంగా అందజేస్తోందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన బాలికలు 2907 మంది ఉన్నారన్నారు. మహిళల్లో సాధారణంగా 30 నుండి 40 ఏళ్ల వయస్సులో ఈ క్యాన్సర్ లక్షణాలు బయటపడుతుంటాయని, అయితే 15 ఏళ్ల లోపే ఈ టీకా వేయించడం వల్ల భవిష్యత్తులో ఈ క్యాన్సర్ బారిన పడకుండా రక్షణ పొందవచ్చన్నారు. బాలికల ఆరోగ్యమే సమాజానికి బలం. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 14 ఏళ్లు నిండి, 15 ఏళ్ల లోపు వయస్సు ఉన్న బాలికల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి, తమ పిల్లలకు తప్పనిసరిగా టీకా వేయించాలని ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, కౌన్సిలర్లు ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, మాజీ కౌన్సిలర్లు గాజుల వెంకటేశులు, పురుషోత్తం, బండి భారతి, సంపత్ కుమారి, పూజారి తిప్పయ్య, ధనర్జున, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నానా దర్గా స్వామి గంధం మహోత్సవం పోసర్ట్ ఆవిష్కరణ



**అనంతపురం - సూర్య వాస్తవం :** ఈ నెలాఖరు మర్చి 27వ తేదీన శుక్రవారం స్వామి వారి గంధం ఊరుస్ మహోత్సవలు జరగనున్నాయి ఈ నేపథ్యంలో అనంతపురంలో ప్రముఖులు రాష్ట్ర ముతవాలి అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ షఫీ ని ఆహ్వానించటం జరిగింది. పెనుకొండ పట్టణం గోనిపేట రోడ్లోగాలా నానా దర్గా ఊరుస్, గంధం ఈ నెల 27న శుక్రవారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుంది. అదేవిదంగా గంధం అనంతరం నిర్వాహకులు ఏం. క్యూ. ఏ గ్లోబల్ ట్రస్ట్. సుఫీ అదిల్ ఖాద్రి గారు మరియు కలిముల్లా ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాట్లు చేసారు. కులమాత లకు అతితంగా ప్రతిఒక్కరు ఈ శుభ కార్యక్రమునాకు హాజరుఐ స్వామి వారి ఆశీస్సులు పొందవలసిందిగా కోరారు. ముఖ్య గమనిక పెనుకొండ పట్టణం బస్ స్టాండ్ నుండి స్వామి వారి దర్గా వరకు ఉచిత రవాణా వాహనం సౌకర్యం కుడా ఏర్పాటు చేసారని తెలిపారు .

## పోగొట్టుకున్న బంగారు గొలుసు లభ్యం

### - బాధితురాలికి అప్పగించిన పులివెందుల పోలీసులు



**పులివెందుల క్రైమ్ - సూర్య వాస్తవం:** సకాలంలో స్పందించి బాధితులకు న్యాయం చేయ డంలో పులివెందుల పోలీసులు మరోసారి తమ చాక చక్యాన్ని చాటుకున్నారు. ఆసుపత్రిలో పోగొటు కున్న బంగారు గొలుసును రికవరీ చేసి బాధితు రాలికి అందజేశారు. పులివెందుల పట్టణం ఇస్లాంపురంకు చెందిన షేక్ ఫర్హానా అనే మహిళ ఈ నెల 7వ తేదీన స్థానిక గంగిరెడ్డి ఆసుపత్రికి వెళ్లారు. ఆ సమయంలో ఆమె మెడ లోని బంగారు గొలుసు పోవడంతో ఆందోళన చెందిన బాధితురాలు వెంటనే పులివెందుల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదుపై జిల్లా ఎస్పీ నచికేతన్, పులివెందుల డీఎస్పీ మురళి తక్షణమే స్పందించారు.వారి ఆదేశాల మేరకు ఎస్.ఐ మధుసూదన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టారు.సాంకేతిక ఆధారాలు, క్షేత్రస్థాయి విచారణ ద్వారా పోలీసులు గొలుసును గుర్తించడంలో విజయం సాధించారు. శుక్రవారం రికవరీ చేసిన బంగారు గొలుసును ఎస్.ఐ మధుసూదన్ రెడ్డి బాధితురాలు షేక్ ఫర్హానాకు అప్పగించారు. ఈ సందర్భంగా కేసును అతి తక్కువ కాలంలో ఛేదించిన ఎస్.ఐ మధుసూదన్ రెడ్డిని, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ మరియు డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. తన విలువైన సొత్తును తిరిగి అప్పగించినందుకు బాధితురాలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. విలువైన వస్తువులు పోగొట్టుకున్నప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడం ద్వారా రికవరీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఈ సందర్భంగా పోలీసులు సూచించారు.

# రైతులను మోసం చేస్తే సహించం

- కందుల కొనుగోలు కేంద్రాలలో దళారులు, అధికారుల దోపిడీపై నిలదీత
- మార్క్‌ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారుల తీరుపై ధ్వజం
- క్వింటాకు నాలుగైదు కిలోల కందులు అదనంగా వసూలుపై సభ్యుల ఆగ్రహం
- అగ్ని ప్రమాదాలతో పంట నష్టపోతున్న రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్
- యూరియా సరఫరాలో పార్టీలు చూడటంపై కన్నెర్ర
- సమావేశాలకు హాజరు కాని అధికారులకు మెమోలు జారీ చేయాలని జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ఆదేశం



**అనంతపురం- సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాల్లో రైతులను దోపిడీ చేయడంపై జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జెడ్పీటీసీ సభ్యులు తీవ్ర స్థాయిలో అభ్యంతరం తెలిపారు. దళారులతో పాటు కొందరు అధికారులు కలసి ఇలా చేయడం ఏమిటని ప్రశ్నించారు. రైతులను మోసం చేస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా పరిషత్ స్థాయీ సంఘం-1, 2, 3, 4, 5, 6, 7 సమావేశాలు అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ భవన్ లో శుక్రవారం నిర్వహించారు. జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశాలకు ఆయా స్థాయీ సంఘాల సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ముందుగా వ్యవసాయ శాఖపై చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ చర్చ ప్రారంభించారు. వేసవి సీజన్ మొదలైందని, అనేక ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు సంభవించి, పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని, అటువంటి రైతులకు పరిహారం గానీ బీమా గానీ అందించారా అని గిరిజమ్మ ప్రశ్నించారు. గుమ్మఘట్ట జెడ్పీటీసీ సభ్యుడు మహేశ్ కల్పించుకుంటూ తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో అగ్నిప్రమాదాలతో పంటలు కోల్పోయిన రైతులను ఆదుకున్న దాఖలాలు చూడలేదన్నారు. దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు స్పందిస్తూ.. అగ్నిప్రమాదాల్లో పంటలు దెబ్బతింటే పరిహారం అందించే విషయం తమ పరిధిలో లేదని, రెవెన్యూ అధికారుల పరిధిలోకి వస్తుందని బదులిచ్చారు. రైతులను ఆదుకునే విషయంలో సాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేయకండని, ఏ శాఖ వారైనా సమన్వయంతో కలసి రైతులను ఆదుకునేందుకు ప్రయత్నించాలని గిరిజమ్మ సూచించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రైతులందరికీ వర్తించేలా చూడాలని, గతంలో చాలా మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ కాలేదని జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ అన్నారు. ఈసారి అలా జరగకుండా అర్హులైన రైతులందరి ఖాతాల్లో డబ్బు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. అయితే కొందరు రైతుల ఖాతాల్లో డబ్బు పడకపోవడానికి ప్రధాన కారణం ఈకేవైసీ చేయించుకోకపోవడమేనని వ్యవసాయ శాఖ జేడీ తెలిపారు. అటువంటి వారు తక్షణం ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. అనంతపురం రూరల్ జెడ్పీటీసీ సభ్యుడు చంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాల్లో కొందరు దళారులు, అధికారులు కలసి రైతులను దోపిడీ చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలకు తెస్తే ఒక్కో క్వింటాల్ కు రూ.300 బలవంతంగా వసూలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేవలం రూ.75 మాత్రమే వసూలు చేసేవారని, ఇప్పుడు మూడింతల రెట్టింపు వసూలు చేయడం ఏమిటని నిలదీశారు. వ్యవసాయ శాఖ అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో చెప్పాలని పట్టుబట్టారు. అయితే ఆది తమ పరిధిలోకి రాదని, మార్క్‌ఫెడ్ అధికారులు చూస్తారని వ్యవసాయ శాఖ జేడీ తెలపగా.. మార్క్ ఫెడ్ డీఎం రాకపోవడంతో కింది స్థాయి ఉద్యోగిని బదులిస్తూ.. అటువంటిదేమీ జరగలేదని నమ్మించే ప్రయత్నం చేశారు. రైతులందరూ తమతో గోడు వెళ్లబోసుకున్నారని, క్షేత్రస్థాయిలో పర్యటించి అటువంటి అక్రమ వసూళ్లను ఆపే ప్రయత్నం చేయాలని సూచించారు. కందుల్లో తేమ శాతం ఎక్కువగా ఉందనే సాకుతో క్వింటాలకు నాలుగైదు కిలోలు నొక్కేయడంపైనా సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. రైతులను మోసగిస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. యూరియా సరఫరాలోనూ అధికార పార్టీకి చెందిన రైతులకు మాత్రమే ఇస్తున్నారని, ప్రతిపక్ష పార్టీకి చెందిన రైతులకు ఇవ్వడం లేదని, గట్టిగా నిలదీస్తే స్టాక్ లేదంటూ చెప్పడం ఎంత వరకు సమంజసమని చెన్నేకొత్తపల్లి జెడ్పీటీసీ సభ్యుడు గోవిందరెడ్డి సభ దృష్టికి తెచ్చారు. రైతుల విషయంలో పార్టీలను చూడటం ఏమిటని ప్రశ్నించారు. కదిరి ప్రాంతంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల వార్డెన్లపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, వారి పని తీరుపై నిఘా పెట్టాలని జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ సూచించారు. ఏళ్ల తరబడి ఒకే ప్రాంతంలో పాతుకుపోవడం వల్లే ఇటువంటి ఆరోపణలు వస్తున్నాయని, కచ్చితంగా అటువంటి వారిని గుర్తించి ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలని పేర్కొన్నారు. కాళసముద్రం రెసిడెన్షియల్ స్కూల్లో కోతుల బెడదతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని జెడ్పీటీసీ సభ్యుడు చంద్ర ఆరోపించారు. దీంతో వారంతా భయాందోళనల మధ్య రోజులు గడుపుతున్నారని, కోతుల బెడద లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో గుత్తి ప్రాంత హాస్టళ్లలో విద్యార్థులను పందికొక్కులు కరచిన ఉదంతాలు ఉన్నాయని, అటువంటి పరిస్థితులు రాకుండా చూడాలని సభ్యులు కోరారు. గతంలో నాడు-నేడు కింద చేపట్టిన అంగన్వాడీ భవనాలు అర్ధంతరంగా ఆగిపోయాయని, వాటిని తక్షణం పూర్తి చేయకపోతే కట్టిన భవనాలు ఎందుకు పని రాకుండాపోయి, నిధులు వృథా అవుతాయని జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ, జెడ్పీటీసీ సభ్యులు చంద్ర, మహేశ్, గోవిందరెడ్డి తెలిపారు. అవసరమైన నిధులు మంజూరు చేసి తక్షణం పూర్తి చేసి, వినియోగంలోకి తెస్తే పిల్లలకు సౌకర్యం కల్పించిన వారవుతారని పేర్కొన్నారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఐసీడీఎస్ పీడీలు ఎం.శ్రీదేవి, ప్రమీలారెడ్డి స్పందిస్తూ.. తాము కొత్తగా వచ్చామని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు. ఇంజనీరింగ్ అధికారులు కూడా చొరవ తీసుకోవాలని చైర్పర్సన్ గిరిజమ్మ సూచించారు. ఎంతో కీలకమైన స్థాయీ సంఘం సర్వసభ్య సమావేశాలకు డుమ్మా కొట్టడం కొందరు అధికారులకు అలవాటైపోయిందని సభ్యులు ఆరోపించారు. అధికారులే రాకపోతే తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని వారు ప్రశ్నించారు. అధికారులందరికీ సమాచారం చేరవేశారా లేదా అని సీఈఓ శివశంకరన్ను బోయ గిరిజమ్మ ప్రశ్నించారు. సమావేశాలకు రాని అధికారులకు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో తొలి స్థానంలో రాయదుర్గం

### - ప్రభుత్వ యంత్రాంగాన్ని అభినందించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం-సూర్య వాస్తవం :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో రాయదుర్గం నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. రాయదుర్గం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాయదుర్గం నియోజకవర్గ ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులను అధికారులు అత్యంత బాధ్యతగా తీసుకొని పరిష్కరిస్తూ వస్తున్నారన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 690 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందన్నారు. అందులో 553 సమస్యలను పరిష్కరించామన్నారు. తమకు అందుతున్న ప్రతి ఫిర్యాదుదారుడికి నాణ్యమైన పరిష్కారాన్ని చూపించడం జరుగుతుందన్నారు. నిధులతో సంబంధం లేని సమస్యలను త్వరతగతిన పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నిబంధనలకు అనుకూలంగా ఉన్న వాటిని కింది స్థాయిలో పరిశీలించి నిర్ధారించిన తర్వాత పరిష్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో అర్హత ఉన్న వారిని నిర్ధారించి ప్రాధాన్యత క్రమంలో వారికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. ఆ విధంగా సమస్యల పరిష్కారంలో అనంతపురం జిల్లాలో రాయదుర్గం నియోజకవర్గం అత్యుత్తమ నియోజకవర్గంగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. రాయదుర్గం విజన్ యాక్షన్ ప్లాన్ పర్యవేక్షిస్తున్న ప్రత్యేక అధికారి ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందిస్తుండటం వల్లే ఈ స్థానం లభించిందన్నారు. ఫిర్యాదుల పరిష్కారాన్ని బాధ్యతతో చేపట్టిన అధికార యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో రాబోయే ఫిర్యాదులను కూడా అంతే బాధ్యతగా పరిష్కరిస్తూ తొలి స్థానాన్ని నిలుపుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

# రుచిత ఇండియన్ గ్యాస్ ఏజెన్సీపై ఆకస్మిక తనిఖీ

### - ప్రజలు ఎక్కువగా ఉండటంపై సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ విచారణ





**పామిడి - సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలోని రుచిత ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ కంబక్క ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏజెన్సీ వద్ద ప్రజలు అధిక సంఖ్యలో ఉండటంపై సమాచారం అందడంతో, ఎలాంటి అవకతవకలు జరిగాయా అనే కోణంలో ఆమె పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలను ఆమె నేరుగా విచారించారు. అయితే ఎలాంటి అవకతవకలు జరగలేదని, సిలిండర్ల సరఫరా సక్రమంగా జరుగుతోందని ప్రజలు తెలిపారు.ఏజెన్సీ సిబ్బందిని కూడా డిప్యూటీ తహసీల్దార్ ప్రశ్నించగా, ప్రస్తుతం రంజాన్ మరియు ఉగాది పండుగలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కోసం ప్రజలు అధికంగా వస్తున్నారని వారు తెలిపారు. అందరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా సిలిండర్లను సరఫరా చేస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ కంబక్క మాట్లాడుతూ, గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వంతెన నిర్మాణాన్ని నిర్ణీత కాలపరిమితిలోగా పూర్తి చేయాలి

**- కాంబల్లి వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**
**- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్సీ**



**తొండూరు – సూర్య వాస్తవం :** తొండూరు మండలం నుంచి కాంబల్లి గ్రామానికి నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల నాణ్యతను తనిఖీ చేసి, నిర్మాణ పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల రవాణా సౌకర్యార్థం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ వంతెన నిర్మాణాన్ని నిర్ణీత కాలపరిమితిలోగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు. ఈ బ్రిడ్జి పూర్తయితే కాంబల్లి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారికి రవాణా కష్టాలు తీరుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తో పాటు పలువురు ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు. బుచుపల్లి రమణ రెడ్డి, బొజ్జ మైసూర రెడ్డి, కొమ్మా శివశంకర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఓబుళరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లెల శీను, రామాపురం మహేశ్వర్ రెడ్డివీరితో పాటు సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## భర్త రెండో పెళ్ళి చేసుకున్నాడని భార్య ఆందోళన



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** ఉరవకొండలో కుటుంబ వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. రిజ్వాన అనే మహిళ, తన భర్త షాబాద్ తనకు తెలియకుండా మరో మహిళను వివాహం చేసుకున్నాడని ఆరో పిస్తూ, ఇద్దరు పిల్లలతో కలిసి భర్త ఇంటి ముందు ఆందోళన చేపట్టింది. అత్తామామల వేధింపులు భరించలేక ఈ చర్యకు దిగినట్లు ఆమె తెలి పింది. కోర్టుకు వెళ్లిన సమయంలో ఇంటికి తాళాలు వేసి బయటకి రానివ్వలేదని ఆమె ఆరోపించింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువురిని స్టేషన్‌కు తరలించి. కేసు నమోదు చేశారు.

## న్యాయవాది సతీష్ కుమార్‌పై దాడి అమానుషం

**- దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి**
**- బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తులసీరామ్**



**పులివెందుల – సూర్య వాస్తవం :** న్యాయవాది మిట్ట సతీష్ కుమార్‌పై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం పులివెందులకు చెందిన న్యాయవాదులు కోర్టు బయట ఉన్న గాంధీ విగ్రహం దగ్గర విధులకు హాజరు కాకుండా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పులివెందుల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ 'తులసిరామ్' మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. న్యాయవాదిపై జరిగిన ఈ దాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, న్యాయవాదిపై దాడి చేసిన రామిరెడ్డి శివానందరెడ్డిని కఠినచికించాలని పోలీస్ వారిని కోరారు. దాడి చేసిన వ్యక్తికి కడప జిల్లా న్యాయవాదులు ఎవరు కూడా సహకరించకూడదని పులివెందుల బార్ అసోసియేషన్ కోరడమైందన్నారు. అలాగే ముద్దాయి తరుపున ఏ న్యాయవాది కూడా కేసు స్వీకరించకూడదని అని తెలిపారు. కడప, పొద్దుటూరు కమలాపురం, రాయచోటి, మైదుకూరు, లక్కిరెడ్డిపల్లె బద్వేలు, కోడూరు, నందలూరు, రాజంపేట న్యాయవాదులు అందరూ కూడా మద్దతు తెలిపారు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నరసింహారెడ్డి, రామ్మోహన్, ఓబుల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, గజేంద్రనాథ్ రెడ్డి , కిషోర్ కుమార్ రెడ్డి,లక్ష్మీ నరసింహ మరి కొంతమంది న్యాయవాదులు పాల్గొన్నారు.

# తెలుగు సాహితీ పూదోటలో విరిసిన మల్లెపువ్వు మహాకవయిత్రి మొల్లమాంబ

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె – సూర్య వాస్తవం :** తెలుగు సాహితీ పూదోటలో విరిసిన మల్లెపువ్వు మహాకవయిత్రి, మహాసాధ్వి స్వర్గీయ మొల్లమాంబ అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. వేంపల్లిలో శుక్రవారం స్వర్గీయ మొల్లమాంబ 586వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రామాయణం ఒక ఆదర్శ కావ్యం అన్నారు. ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో ఆది కవి వాల్మీకి మహర్షి తన రామాయణ కావ్యం ద్వారా,24 వేల శ్లోకాలతో సమాజానికి తెలియ పరిచారన్నారు. అట్టి మహాకావ్యాన్ని కేవలం 871 గద్య పద్యాలతో,అలతి అలతి పదాలతో, తేట తెలుగు పదాలతో, కడప మాండలిక పదాలతో మహాకవయిత్రి మొల్లమాంబ ఆంధ్రీకరించి తెలుగు జాతికి అంకితం చేశారన్నారు. స్త్రీ విద్య నిషిద్ధం అనబడే రోజుల్లోనే రామాయణ మహా కావ్యాన్ని రచించి స్త్రీ జాతికి వన్నెతెచ్చిన మల్లెపూవు కవయత్రి మొల్ల. శూద్ర విద్య నిషిద్ధం అనబడే రోజుల్లో రామాయణ మహాకావ్యాన్ని రచించిన సూద్ర కుల సంజాత, శాలివాహన కుల సంజాత,కుమ్మరి కుల సంజాత కవయిత్రి మొల్ల.ఏ గురువు దగ్గర, ఏ పాఠశాలలో విద్యను అభ్యసించక పోయిన ప్పటికీ శ్రీ కంఠమల్లేశ్వరుని కృపతో రామాయణ మహా కావ్యాన్ని రచించిన సహజ పండితురాలు మొల్ల.ఆ జన్మ బ్రహ్మచారినిగా 90 సంవత్సరాల సుదీర్ఘ మానవ జీవన యాత్ర సాగించిన కారణజన్మురాలు శివ కేశవ భేదం తారాస్థాయిలో ఉన్న రోజుల్లోనే శివకేశవులు ఇద్దరు ఒకటేనని చాటు చెప్పిన మహనీయురాలు. అట్టి మహా కవయత్రి కడప జిల్లా, బద్వేలు నియోజకవర్గంలో గోపవరం మండలం,పెద్ద గోపవరం గ్రామంలో కేశవ శెట్టి కూతురుగా ప్రభవించడం గర్వకారణం. మొల్ల రామాయణం సుందర ప్రబంధ సంగీత సప్తస్వరాలు సమ్మేళనం. తెలుగువారికి వీనుల విందైన విశిష్ట కావ్యం సరళత్వానికి, లాలిత్యానికి మచ్చుతునక. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహా కవయత్రి మొల్లమాంబ జయంతిని అధికార పూర్వకంగా, రాష్ట్ర పండుగగా నిర్వహించడం అభినందనీయమని తులసి రెడ్డి అన్నారు. మొ ల్లమాంబ జీవితం ప్రతి ఒక్కరికి, ప్రత్యేకించి ప్రతి మహిళకు ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదా యకం, మార్గదర్శకం అని తులసి రెడ్డి కొనియా డారు. మొల్ల జయంతి కార్యక్రమంలో తులసి రెడ్డి సతీ మణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న వెంకటేశు,వేమా రాజా, బండారు వెంకటేశు, శేఖర్, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**వధూవరులను ఆశీర్వదించిన తులసి రెడ్డి**

శుక్రవారం వేంపల్లి లో శ్రీ వాసవి కళ్యాణ మండపంలో నూతన వధూవరులు యోజిత, సురేష్ కుమార్ రెడ్డి లను కాంగ్రెస్ నాయకులు తులసి రెడ్డి,రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి నామా వినయ్ తదితరులు ఆశీర్వదించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో దాంపత్య బంధం అత్యంత పవిత్రమైనదని,ఈ బంధానికి వివాహం చట్టబద్ధత, సామాజిక భద్రత కల్పిస్తుంది అన్నారు.

**లంకా మల్లేశ్వర్ రెడ్డి కి శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి**

అన్నమయ్య జిల్లా,రాజంపేట నియోజకవర్గం,ఒంటిమిట్ట మండలం మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు లంక మల్లేశ్వర్ రెడ్డి వార్ధక్యంతో, అనారోగ్యంతో స్వర్గస్తుల య్యారు. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి స్వర్గీయ లంకా మల్లేశ్వర రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించారు.మల్లేశ్వర్ రెడ్డి నిరాడంబరుడు, నిగర్వి,పరిపాలనా దక్షుడు, స్నేహశీలి అని తులసి రెడ్డి కొనియాడారు.మల్లేశ్వర రెడ్డి పవిత్ర ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని పరమే శ్వరుని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.

# గ్రామాల్లో ఆధ్యాత్మికత పెంపొందించేందుకు ఆలయాల నిర్మాణం

**- కాంబల్లి గ్రామంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ భూమిపూజలో ఎమ్మెల్సీ దంపతులు**



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం :**
సింహాద్రిపురం మండల పరిధిలోని కాంబల్లి గ్రామంలో వెలసిన హరిజనవాడలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయానికి శుక్రవారం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి, వారి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి హాజర య్యారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య దంపతులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, దేవాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లా డుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందిం చేందుకు ఆలయాల నిర్మాణం ఎంతో అవసరం. భక్తి మార్గం ద్వారానే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుంది. గ్రామస్థ లందరూ ఐక్యమత్యంతో ఈ దేవాలయ నిర్మాణాన్ని త్వరి తగ తిన పూర్తి చేసుకోవాలని, ఆ సీతా రామాంజనేయ స్వామి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాం క్షిచారు." ఈ కార్యక్రమంలో బూచిపల్లి రమణారెడ్డి, బొజ్జా మైసూరారెడ్డి, కొమ్మా శివశంకర్ రెడ్డి, ఓబులరెడ్డి శ్రీనివాస రెడ్డి, కాంబల్లి సర్పంచ్ త్రివేక్ రెడ్డి, ఓబులరెడ్డి, మల్లెల శ్రీను, డోజార్ భాస్కర్, నాగేంద్ర, నాగ దస్తగిరి, గంగా ప్రసాద్ రెడ్డి,రామాపురం మహేశ్వర్ రెడ్డి, కాంబల్లి గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్య క్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ పూజ కార్య క్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ-చౌక్ వద్ద చలివేంద్రం ప్రారంభం



**గుత్తి –సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలో గాంధీచౌక్ వద్ద కమ్మ సేవా సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం సీఐ రామారావు ప్రారంభించారు. ఎండలు తీవ్రంగా ఉన్న ప్రస్తుత తరుణంలో బాటసారుల దాహార్తి తీర్చడానికి ఇలాం టి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభి నందనీయమని ఆయన కొనియాడారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దాతలను ఈ సందర్భంగా సిఐ ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పెన్నో అహోబిలం ఆలయ నూతన కమిటీ ప్రమాణ శ్రీకారం

**ఉరవకొండ – సూర్య వాస్తవం:** మండల పరిధిలోని పెన్నోఅహోబిలం దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ గా రేగటి నాగరాజు, డైరెక్టర్లు గా బోయ రామలమ్మ ఇతర సభ్యులు ప్రమాణ శ్రీకారం చేశారు. చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ జనసేన ఇంచార్జ్ గౌతమ్ కుమార్ నాయకులు బోయ దేవేంద్ర తదితరులు పాల్గొని కమిటీ మెంబర్సకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

**- సకల గుణాభిరాముడు శ్రీరాముని చరితమును సరళంగా రాసిన ఘనత కవయిత్రి మొల్లది**
**- జిల్లా రెవెన్యూ అధికారి, ఇన్‌చార్జి జేసీ మధుసూదనరావు**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** సకల గుణాభిరాముడు శ్రీరాముని చరితమును సరళంగా రాసిన ఘనత కవయిత్రి మొల్లమాంబ జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మధుసూదనరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మదనపల్లి కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ అండ్ జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి,పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ... కడప జిల్లా గోపవరం గ్రామంలో కుమ్మరి కుటుంబంలో జన్మించిన ఆతుకూరి మొల్ల 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి అన్నారు. ఆమె రచనా శైలి చాలా సరళమైనది, రమణీయ మైందన్నారు. తాళ్లపాక అన్నమయ్య (అన్నమాచార్య) భార్య తాళ్లపాక తిమ్మక్క తర్వాత చెప్పుకోదగ్గ రెండవ తెలుగు కవయిత్రి మొల్ల అని కీర్తించారు. సకల గుణాభి రాముడు శ్రీరాముని చరిత మును ఎందరో ఎన్నో విధాలుగా విధాలుగా రచించి నప్పటికీ సామాన్యులకు సైతం అర్థమయ్యే తెలుగు బాషలో మొల్ల రామాయణాన్ని సరళంగా రాయడం ఆమె ప్రత్యేకత అన్నారు. మన కుటుంబం, మన భాష, మన సంస్కృతిపై ముందుగా మనమే ప్రేమ చూపిస్తేనే సమా జం, దేశం పట్ల కూడా ప్రేమ పెరుగు తుందని ఆయన స్పష్టం చేశారు. తెలుగు భాషను, సంస్కృతిని పరి రక్షించేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపుని చ్చారు. మొల్ల జ్ఞాపకార్థం 2017లో భారత ప్రభుత్వం మొల్ల తపాలా బిళ్ల విడుదల చేసిందన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇంచార్జ్ తేజస్విని మాట్లా డుతూ శ్రీ కృష్ణదేవరాయలు సమయంలో ఈమె రచించిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిందని, మొల్ల రామాయణం ఆరు కాండాలలో 871 పద్యాలతో రచించిందన్నారు. ఈ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో రాసిందని ప్రతీతిగా ఉందన్నారు. మొల్ల రచన ఆనాటి పద్ధతికి విరుద్ధంగా వాడుక భాషకు దగ్గరగా ఉందని, తెలుగులో వ్రాయబడిన అనేక రామాయణాలలో మొల్ల రామాయణం చాలా సరళమైనదని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు కె. వేమ నారాయణ, వైస్ ప్రెసి డెంట్ ఎం శ్రీరాములు, ట్రెజరర్ రెడ్డప్ప, జనరల్ సెక్రెటరీ లోకేష్, ఆర్గనేజర్ గోపి,తెలుగు పండిట్ రిటైర్డ్ ఏవి వి.ప్రసాద్ శర్మ, గోవిందరాజులు, వెనుకబడిన తరగ తుల శాఖ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు మహిళా కవయిత్రి మొల్ల 586వ జయంతి వేడుకలు






**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం**

అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈరోజు రాయచోటి లోని పోలీసు కార్యాలయంలో ప్రముఖ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ డిఎస్పీ శ్రీ.డి. ఏడుకొండల రెడ్డి గారు కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఆర్ డిఎస్పీ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన మొల్ల గారు, తన అద్భుత ప్రతిభతో 'మొల్ల రామాయణాన్ని' అత్యంత సరళమైన తెలుగులో రచించి చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఎటువంటి రాజపోషణ లేకుండా, కేవలం భక్తితో ఆమె చేసిన సాహిత్య కృషి నేటి తరానికి, ముఖ్యంగా మహిళా సాధికారతకు గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ కవయిత్రిగా ఆమె విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్‌తో పాటు పలు ప్రధాన నగరాల్లో ప్రతిష్టించడం ఆమె గొప్పతనానికి నిదర్శన మని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) శ్రీ వి.జె.రామకృష్ణ, పలువురు పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పోలీసు సిబ్బంది హోంగార్డులు పాల్గొని అక్షర తపస్విని మొల్ల గారికి పుష్పాంజలి ఘటించారు.

**గుత్తిలో..** గుత్తి పెన్షన్ భవనంలో తెలుగు మ హిళా కవయిత్రి కుమ్మర మొల్ల 58 6వ జయంతి కోశాధికారి జెన్నేకు ల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ముందుగా కుమ్మర మొల్ల చిత్ర పటానికి డాక్టర్ కృష్ణ గోపాల్ రె డ్డి,కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు పూల మాల వేసి నివాళులర్పించారు.డాక్టర్ కృష్ణ గోపాల్ రెడ్డి మాట్లా డుతూ ఈమె కడప జిల్లా గోపవరం మండలం గోపవరం గ్రామానికి చెంది న.ఈమె శ్రీ కృష్ణ దేవరాయలు సమ యం వారని తెలుస్తోంది.ఒకనాడు మొల్ల ఆవూరి దేవదాసి రంగ నాయ కి అనే ఆమెను కలవగా,ఆమె మొల్ల కు గోదాదేవి విష్ణు వుల కళ్యాణ గా థను వివరించింది.అప్పటి నుండి మొల్ల దైవ భక్తిలో నిమగ్నం అవు తూ ఉన్నది మొల్ల రామాయణం ఆరు కాండాలతో 138 పద్యాలతో వున్నది. ఈ కావ్యాన్ని కేవలం ఐదు రోజులలో ఆమె రాసిందని జెన్నేకుల్లాయి బాబు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు,డాక్టర్ కృష్ణ గో పాల్ రెడ్డి,సెక్రె టరీ రామ్ మోహన్, ఫక్రుద్దీన్, నారా యణ రెడ్డి, చెన్నారె డ్డి,లక్ష్మీ నారా యణ రెడ్డి, వేణుగోపాల్, డేనియల్, నారా యణ శెట్టి, ఓబులేసు,నరసిం హులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు
# అత్యాధునిక టిష్యూ కల్చర్ ల్యాబ్ ప్రారంభం
### - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** సింహాద్రిపురం మండలం, పైడిపాలెం గ్రామంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు వేదికగా ఏర్పాటు చేసిన ఎస్.కే.ఆర్ ఎస్‌కెఆర్ లాబొరేటరీస్ టిష్యూకల్చర్ ల్యాబ్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన, తెగుళ్లు లేని మొక్కలను అందించడంలో టిష్యూ కల్చర్ సాంకేతికత ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు. స్థానికంగా ఇలాంటి అత్యాధునిక ల్యాబ్ ను అందు బాటులోకి తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఎస్.కే. ఆర్ లాబొరేటరీస్ అధినేత ఎస్. ప్రకాష్ రెడ్డిని సాదరంగా అభినందిస్తూ, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సాంకేతికత ల్యాబ్‌లో అనుసరిస్తున్న అత్యాధునిక పద్ధతులపై ఎమ్మెల్సీ ఆరా తీసి, నిర్వాహకుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎస్.కే.ఆర్ లాబొరేటరీస్ సిబ్బంది పరిసర ప్రాంత రైతులు పాల్గొన్నారు.

# జానపద చెక్కభజన గురువు బొప్పా ఈశ్వర్ గౌడ్‌కు సన్మానం



**నంద్యాల - సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా రుద్రవరం ఏవి హెచ్ పరిధిలో పశు సంవర్ధక శాఖ ఉన్నత స్థాయి అధికారులు లలిత కళాభిరామ పింఛము అవార్డు గ్రహీత జానపద చెక్కభజన గురువు ఈశ్వర్ గౌడ్‌కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.డి డాక్టర్ రమణయ్య మాట్లాడుతూ రుద్రవరం ఏవి హెచ్ పరిధిలో పశుసంవర్ధక శాఖ లో పని చేస్తూ చెక్క భజన గ్రామీణ ప్రాంత ఇష్టమైన చెక్కభజనను కొనసాగిస్తూ లలిత కళాభిరామ పింఛన్ అవార్డు గ్రహీత అలాగే మదర్ తెరిసా నేషనల్ సర్వీస్ అవార్డు గ్రహీత జానపద కళా రంగాలలో మరి మీ సేవలు అందిస్తూ గ కొనసాగి కొనసాగాలని తెలిపారు డి.ఎల్.డి డాక్టర్ రాజశేఖర్, ఏ.డి.డాక్టర్ ప్రతాప్ ఆళ్లగడ్డ ఏ.డి డాక్టర్లు పేరాస్ట్ ఆఫ్ ఏ హెచ్ ఎల్ జిఎంలో ఓఎస్ లో చెక్క భజన గురువు బొప్పా ఈశ్వర్ గౌడ్ ను ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు రుద్రవరం ఏవి హెచ్ పరిధిలో పశుసంవర్ధక శాఖ ఉన్న అధికారుల సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం
### - విద్యుత్ డిఈఈ కుళాయప్ప , ఏఈఈ రవిశంకర్

**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం :** మండల పరిధిలోని వ్యవసాయ రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించడంలో భాగంగా 2వ శనివారం ఈ మూడు సబ్ స్టేషన్ల పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ డి.ఈ.ఈ. కుళాయప్ప, మఠం ఏ.ఈ.ఈ. రవిశంకర్ ఒక ప్రకటనలోతెలిపారు. మల్లెపల్లె సబ్ స్టేషన్, బ్రహ్మంగారిమఠం సబ్ స్టేషన్, చౌదరివారిపల్లె సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో బ్రేక్ డౌన్, ట్రిప్పింగ్స్ లేని నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు వారిరువురు పేర్కొన్నారు. ఈ విద్యుత్ అంతరాయాన్ని రైతు లతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల విద్యుత్ వినియోగదారులందరూ సహకరించగలరని పేర్కొన్నారు.

# విద్యుత్ అంతరాయానికి సహకరించండి

**పులివెందుల - సూర్య వాస్తవం:** నేడు 14.03.2026 వ తేదీ అనగా, శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సబ్ స్టేషన్ మైంటైనెన్స్, 11 కె విఫీడర్స్ క్రింద చెట్లు కొట్టే పనులు ఉన్నందువలన విద్యుత్ అంతరానికి సహకరించాలని పులివెందుల రూరల్ విద్యుత్ శాఖ ఏఈ కే.రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పత్రిక ముఖంగా తెలియజేస్తూ నల్లపురెడ్డిపల్లి, ఎర్రబెల్లి, నల్లగొండ వారి పల్లి, మల్లికార్జునపురం, వెంకటాపురం ,వెలమవారిపల్లి, బసిరెడ్డిపల్లి, బొగుడుపల్లి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును. కావున దయచేసి ప్రజలు, రైతులందరూ సహకరించ వలసిందిగా కోరుతున్నానని విద్యుత్ ఏఈ కే.రమేష్ తెలిపారు.






# బాలికలకు హెచ్‌పివివ్యాక్సిన్ తప్పనిసరి
### - డాక్టర్ బిందు ప్రియాంక

**దక్కిలి- సూర్య వాస్తవం:** దక్కిలి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 15 సంవత్సరాల లోపల బాలికలకు గర్భాశయ, ముకద్వారా క్యాన్సర్ బారిన పడకుండా హెచ్‌పివి వ్యాక్సిన్ (టికా)ను ప్రక్రియను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిందు ప్రియాంక మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ముందుస్తు క్యాన్సర్ నివారణ టీకా కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా చేపట్టిందని, ప్రధానంగా క్యాన్సర్ పురుషుల కంటే మహిళలు క్యాన్సర్ బారిన ఎక్కువ సంఖ్యలో పడుతున్నారని మహిళల్లో గర్భాశయ, ముఖద్వారా, బ్రెస్ట్ క్యాన్సర్‌కు గురవుతున్నారు అందులో భాగంగా హెచ్ పి వి 6,11,16,18 నాలుగు రకాల హెచ్ పి వి వైరస్ లకి సంబంధించిన టీకా కార్యక్రమం మూడు నెలలు నిర్విరామంగా దక్కిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కొనసాగిస్తున్నట్లు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించు కోవడంతో ఎలాంటి దుష్పరిమాణాలు ఉండవని మాట్లాడారు. ఎంపీడీవో రవీంద్ర బాబు మాట్లాడుతూ మండల ప్రజలు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి తల్లిదండ్రులు 15 సంవత్సరాల ఆడపిల్లలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఇప్పించాలని దక్కిలి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అందుబాటులో ఉంటుందని వ్యాక్సిన్ వేయించుకునేవారు తమ ఆధార్ కార్డు, వారి ఫోన్ నెంబర్ వెంట తీసుకురావాలన్నారు. క్యాన్సర్ వచ్చిన తర్వాత తీసుకునే చికిత్స మానసిక బాధ కంటే ముందస్తు జాగ్రత్తగా క్యాన్సర్ నివారణ హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవడం ఎంతో ఉత్తమమని డాక్టర్ శ్రీహరి, డాక్టర్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సూపర్వైజర్స్, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులు కుటుంబ సభ్యులకు
# ఉచిత మెగా వైద్య శిబిరం
### - అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
### - ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా లోని జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు మంచి అవకాశం...జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంకల్పంతో ఈనెల 14 వ తేదీ శనివారం నాడు ఉదయం 09:00 గంటలకు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరంఏర్పాటు చేశారు.హైదరాబాద్లోని బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారిచే క్యాన్సర్ నిర్ధారణ మరియు ఇతర ఆరోగ్య సమస్యలపై ఉచిత పరీక్షలు నిర్వహించనున్నారు.జర్నలిస్టు మిత్రులు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు

# ఆడపిల్లల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ టీకా కీలకం

- ఎమ్మెల్యే విజయ శ్రీ
- సూళ్లూరుపేట సీహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్
- 14-15 ఏళ్ల బాలికలకు తప్పనిసరిగా టీకా వేయించాలని తల్లిదండ్రులకు పిలుపు



**పెళ్లకూరు – సూర్య వాస్తవం :** ఆడపిల్లల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ టీకా ఎంతో కీలకమని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడి కార్యక్రమం నిర్వహణ విధానాన్ని తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్) మహిళల్లో ఎక్కువగా కనిపించే ప్రమాదకర వ్యాధులలో ఒకటని తెలిపారు. అయితే హెచ్‌పీవీ టీకా ద్వారా ఈ వ్యాధిని ప్రారంభ దశలోనే నివారించవచ్చని చెప్పారు. బాలికలకు సరైన వయస్సులో ఈ టీకా వేయించడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. తాను ఒక వైద్యురాలిగా, ఒక తల్లిగా నియోజకవర్గంలోని ప్రతి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నానని, 14 నుండి 15 సంవత్సరాల వయస్సున్న బాలికలకు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా వేయించాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, బాలికల ఆరోగ్య రక్షణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు, టీకా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సమాజంలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం ద్వారా అనేక వ్యాధులను ముందుగానే నివారించవచ్చని చెప్పారు. హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో మహిళల్లో క్యాన్సర్ కేసులను తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. అందువల్ల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా బాలికలకు టీకాలు వేసి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.




# తిరువల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రచారంలో దూసుకుపోతున్న... కాపు

- అడింగతూర్ కాండిగే గ్రామంలో ప్రజలతో తిరువల్లూర్ ఇన్‌చార్జి కాపు




**రాయదుర్గం – సూర్య వాస్తవం :** తమిళనాడు రాష్ట్ర శాసనసభ ఎన్నికల పార్టీ క్యాడర్ను బలోపేతం చేయడానికి, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డిని తిరువల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా బిజెపి నియమించింది. భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి కడంబత్తూర్ ఈస్ట్ మండల పరిధిలోని అడంగితూర్ కాండిగే గ్రామంలో కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా కాపు రామచంద్రారెడ్డి... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తివంచనీయ లేకుండా కృషి చేస్తానని అదేవిధంగా తమిళనాడు రాష్ట్రంలో నాపై అపూర్వ నమ్మకంతో తిరువల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించి ఎన్నికల భాగంగా తమిళనాడులో అన్ని గ్రామాలలో ప్రచారం చేస్తుండడం నాకు గర్వకారణం అన్నారు. మాలమూల గ్రామమాల నుండి పట్టణాల వరకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపుకు శక్తివంచనీయ లేకుండా కృషి చేస్తానని కాపు రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యకర్తలకు నిశాన్నిదేశించి తమిళనాడు రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి గ్రామంలో తిరిగి పని చేస్తానని కాపు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కడంబత్తురు ఈస్ట్ మండల అధ్యక్షుడు రవికుమార్, అసెంబ్లీ ఆర్గనైజర్ రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి పన్నీర్ సెల్వం, ఎలుమలై, ప్రజలు తతర్లు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో ల్యాబ్ టెక్నీషియన్‌లే కీలకం

డాక్టర్ విజయ్ భాస్కర్



**పులివెందుల – సూర్య వాస్తవం:** వైద్య రంగంలో ల్యాబ్ టెక్నీషియన్లదే కీలక పాత్రని డాక్టర్ విజయకుమార్ పేర్కొన్నారు. పులి వెందుల పట్టణ పరిధిలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శుక్రవారం నిర్వహించిన ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగ నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ లే కీలకమన్నారు. అటువంటి వారి కోసం టెక్నీషియన్ల దినోత్సవం వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వైద్య రంగంలో కీలక పాత్ర పోషించే ల్యాబ్ టెక్నీషియన్ల పాత్రను గుర్తించడం కోసం దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ల నివేదిక ఆధారంగానే వైద్యుల నిర్ణయం ఉంటుందన్నారు. ల్యాబ్ లో చేసే ప్రతి పరీక్ష ఒక ప్రాణిని కాపాడేందుకు అవకాశం ఉందన్నారు. ఖచ్చితంగా ఇది సేవాభావం ల్యాబ్ టెక్నీషియన్ల గొప్పదనం అని కొనియాడారు. డాక్టర్ విజయ్ భాస్కర్ రక్తనిధి టెక్నీషియన్ రాజు, ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్‌ల చేతులమీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చరిత,రాధ, ప్రసాద్,ఫణికుమార్, నాగేష్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం

- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్.




**వేంపల్లె – సూర్య వాస్తవం:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు వేంపల్లి ఒకటవ సచివాలయంలో రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా 22వ విడత నిధులు విడుదల చేశారని అన్నారు. దీని వల్ల దేశవ్యాప్తంగా 9.8 కోట్లు పైగా రైతులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఈ విడత కింద ప్రతి అర్హులైన రైతు కుటుంబానికి ?2,000 చొప్పున నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయబడతాయని తెలిపారు. ఈ విడతతో దేశ వ్యాప్తంగా9.8కోట్లకు పైగా రైతు కుటుంబాలు లబ్ధిపొందనున్నాయి. పీఎం-కిసాన్ యోజన ప్రారంభం నుండి ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో 18.640 లక్షల కోట్లకుపైగా నిధులు 9.32కోట్లమంది రైతులకు నేరుగా జమ చేయబడ్డాయని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నాలుగు వేల రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతాయని పేర్కొన్నారు.

రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులనే వాడి మన దేశ ఆర్థిక ప్రగతిని పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, రెడ్డయ్య, మహిళా నాయకురాలు పుష్పలత నాయక్ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రెడ్డి వాణి, ఆంజనేయులు నాయక్, శివరంజని హార్టికల్చర్ అసిస్టెంట్ అసిస్టెంట్ మహేష్ నాయక్ రైతులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

- వైద్యాధికారి డాక్టర్:సుభాషిణి



**తొండూరు – సూర్య వాస్తవం :** తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్:సుభాషిణి ఆధ్వర్యంలో హెచ్.పి.వి టీకా గురించి బాలికలకు అవగాహనా కలిస్తూ 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు బాలికలు తప్పనిసరిగా హెచ్.పి.వి టీకా వేయించు కోవాలని హెచ్.పి.వి టీకా వేయించుకోవడం వలన మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వారా వచ్చే క్యాన్సర్ రాకుండా నివారించేందుకు ఈ టీకా ఉపయోగపడుతుందని తెలియజేస్తూ, ఫ్రైడే - డ్రైడే ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు డాక్టర్: శుభాషిణి తెలియజేశారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ఫ్రైడే-డ్రైడే సందర్భంగా డివిజన్ లో ప్రతి సచివాలయంలో నిర్వహిస్తున్నారు అని, ఇంటింటికి వెళ్లి ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తున్నారు అని సిద్దయ్య అన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య సి.హెచ్.ఓ. విజయ ల్యాబ్ టెక్నీషియన్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ఏవో చెన్నారెడ్డి



**పులివెందుల అర్బన్ – సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని ముద్దునూరు రోడ్ సమీపంలో యజమానులు భూపాల్, రామచంద్ర యాదవులు నూతనంగా ఏర్పాటుచేసిన భువన్ ఎరువుల దుకాణాన్ని పులివెందుల ఏవో చెన్నారెడ్డి శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందించాల న్నారు. దుకాణానికి వచ్చిన కస్టమర్లతో పద్ధతిగా మాట్లాడాలన్నారు. అనంతరం యజమానులు భూపాల్, రామచంద్ర యాదవులు మాట్లాడుతూ రైతులకు సరసమైన ధరలకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందించే సదుద్దేశంతో ఈ ఎరువుల దుకాణాన్ని పెట్టడం జరిగిందన్నారు. రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు సరసమైన ధరలకే ఇక్కడ లభిస్తాయి అన్నారు. అవకాశాన్ని నియోజకవర్గ రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సమరసింహ ఫర్టిలైజర్స్ యజమాని సారెడ్డి గంగాధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



**శింగనమల – సూర్య వాస్తవం:** రంజాన్ మాసం సందర్భంగా శింగనమల మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు డీలర్ సత్యనారాయణ 28వ చౌకదుకాణంలో శుక్రవారం ప్రభుత్వము పంపిణీ చేసిన రంజాన్ తోఫా ని తహసిల్దార్ శేషారెడ్డి 30 ముస్లిం సోదరుల కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు అతి పవిత్రమైన రంజాన్ పండుగను కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని, ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ తోఫాని అందుకున్న ముస్లిం కుటుంబాలు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి ఎమ్మార్వో శేషారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ తాతయ్య, డీలర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నిర్వహించాలి

- ఎమ్మార్వోకు మెమొరాండం అందజేసిన భారతీయ అంబేద్కర్ సేన

**శాంతిపురం – సూర్య వాస్తవం:** శాంతిపురం మండలంలోని ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యలను చర్చించి పరిష్కరించే దిశగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని భారతీయ అంబేద్కర్ సేన తరపున మండల తహశీల్దార్ కి శుక్రవారం మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సానుకూలంగా స్పందించి మార్చి 16వ తేదీన శాంతిపురం మండలంలో ఏసీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ ప్రజలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకొనే వేదికగా ఈ సమావేశం ఉపయోగపడుతుందని భారతీయ అంబేద్కర్ సేన నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన మండల తహశీల్దారుకి భారతీయ అంబేద్కర్ సేన తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఉద్యమ నేత దేవరాజ్ మాదిగ, భారతీయ అంబేద్కర్ సేన స్టేట్ సెక్రెటరీ ఎం.బాలకృష్ణ, బస్ జిల్లా నాయకులు శంకరప్ప,బస్ జిల్లా నాయకులు ఎల్లప్ప, బస్ మండల నాయకులు మంజునాథ్,నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.



## అందాల రాశిఖన్నా

# కొత్త గేమ్ ప్లాన్ అదుర్స్!



సినిమా ఇండస్ట్రీలో ఎవరి లక్కు ఎప్పుడు ఎలా కలసి వస్తుందో..ఎవరి అదృష్టం ఎలాంటి మలుపులు తిప్పుతుందో చెప్పడం కష్టం. ఎంత టాలెంట్ ఉన్నా ఇక్కడ కాలం కలిసి రాక, అదృష్టం లేకపోతే కష్టమే. ఆవగింజంత అదృష్టం ఉన్నా అందమెక్కే రోజులివి. అదే లేక టాలెంట్‌ని నమ్ముకుని ఇప్పటికీ సక్సెస్ కోసం ఏళ్లతరబడి ఎదురు చూస్తున్న వాళ్లెందరో..ఆ జాబితాలో ఉన్న హీరోయిన్ రాశిఖన్నా. స్టార్ హీరోయిన్ కావాల్సిన క్వాలిటీస్ అన్నీ ఉన్నా ఇప్పటికీ ఆ జాబితాలో 2014లో -ఊహలు గుసగుసలాడే- సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ఢిల్లీ సోయగం సినిమాల్లోకి యాక్సిడెంటల్‌గానే ఎంట్రీ ఇచ్చింది. ఐఏఎస్ ఆఫీసర్ కావాలన్న కలతో ఢిల్లీ లేడీ శ్రీరామ్ కాలేజీలో చేరిన రాశిఖన్నా అనుకోకుండా యాడ్ పిల్మ్‌లలో నటిస్తూ బాలీవుడ్ మూవీ -మద్రాస్‌కేఫ్-తో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చేసింది. తెలుగులో -ఊహలు గుసగుసలాడే-తో పరిచయమై తొలి సినిమాతోనే హిట్‌ని సొంతం చేసుకుని ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షించింది. 22 ఏళ్ల కెరీర్‌లో తెలుగు, తమిళ భాషల్లో కలిపి ఏడంటే ఏడే సక్సెస్‌లని సాధించింది. ాశ్రీంశీ =ఘుం - కోలీవుడ్ సీనియర్ స్టార్స్‌కి తనే హాట్ ఫేవరేట్ హీరో! కానీ స్టార్ డమ్‌ని, స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాల్ని సొంతం చేసుకోలేక ఇప్పటికీ రేసులో వెనకబడే ఉంది.

నాగశౌర్య టు మాస్ మహారాజా రవితేజ వంటి టైర్ టు హీరోల సినిమాల్లో నటించిందే కానీ స్టార్స్, సూపర్ స్టార్స్ తో కలిసి నటించే అవకాశాన్ని మాత్రం దక్కించుకోలేకపోతోంది. ఇన్నాళ్లుకు రాశిఖన్నా ఫేట్ మారే టైమ్ వచ్చినట్టుగా తెలుస్తోంది. తన కెరీర్‌ని ఎనలైజ్ చేసుకున్న రాశిఖన్నా తాజాగా కొత్త గేమ్ ప్లాన్‌ని రెడీ చేసుకుని అందుకు తగ్గట్టుగా సినిమాలని ఎంచుకుంటున్నట్టుగా తెలుస్తోంది. ఇండస్ట్రీలోకి ప్రవేశించి ఏళు గడుస్తున్నా భారీ స్టార్లతో నటించే అవకాశాన్ని దక్కించుకోలేక రేసులో వెనకబడిపోయింది. అయితే ఇప్పుడు -ఉస్తాద్ భగత్‌సింగ్-లో చేస్తున్న రాశి తన గేమ్ ప్లాన్‌ని మార్చుకున్నట్టుగా తెలుస్తోంది. పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న -ఉస్తాద్ గబ్బర్ సింగ్- మార్చి 19న భారీ స్థాయిలో రిలీజ్ అవుతున్న విషయం తెలిసిందే. ఇందులో శ్రీలీలతో కలిసి రాశిఖన్నా నటించింది.

ఈ మూవీతో మంచి బ్రేక్ లభిస్తుందని భావిస్తున్న రాశీ ప్రస్తుతం బన్నీ నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీని టార్గెట్‌గా పెట్టుకుని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా తమిళ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ ఓ భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుడుతున్న విషయం తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ స్థాయిలో నిర్మించనున్న ఈ మూవీలో నటించడం కోసం రాశీఖన్నా ఇటీవలే డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌ని కలిసిందట. ఇందులోని ఓ ముఖ్యమైన రోల్ కోసం రాశిఖన్నాని అనుకుంటున్నారట. తాజాగా కలిసిన రాశిఖన్నా దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో ఈ ప్రాజెక్ట్ గురించి చర్చించినట్టుగా ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందని తెలిసింది. అదే జరిగితే రాశిఖన్నా కెరీర్ బిగ్ టర్న్ తీసుకున్నట్టే.



## ఉస్తాద్ హంగామా

# హైదరాబాద్‌లోనే..

పవన్ కళ్యాణ్ హరీష్ శంకర్ కాంబినేషన్ అంటేనే ఒక హై వోల్టేజ్ వైబ్రేషన్. వీరిద్దరూ కలిసి చేసిన 'గబ్బర్ సింగ్' అప్పట్లో బాక్సాఫీస్‌ను ఎలా షేక్ చేసిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు మళ్ళీ అదే మ్యాజిక్‌ను రిపీట్ చేయడానికి సిద్ధమవుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం ప్రమోషన్ల విషయంలో స్పీడ్ పెంచింది. ఈ సినిమాకు సంబంధించిన అత్యంత కీలకమైన ప్రీ-రిలీజ్ వేడుకను ఈ నెల 15వ తేదీన ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు. సాధారణంగా పవన్ కళ్యాణ్ ఈవెంట్ అంటే అభిమానుల తాకిడి ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందుకే మేకర్స్ యుసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌ను ఎంచుకున్నారు. ఈ వేడుకకు పవర్ స్టార్ స్వయంగా హాజరవుతుండటంతో పాటు సినిమాలోని ప్రధాన నటీనటులు సాంకేతిక నిపుణులు కూడా రానున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక ఈవెంట్‌లా కాకుండా, మెగా అభిమానులకు ఒక భారీ పండగలా ఉండేలా భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఈ గ్రౌండ్స్‌లో స్టేజ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా నుండి ఇటీవల విడుదలైన సాంగ్ టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన ఎనర్జిటిక్ మ్యూజిక్ కు ఈ ఈవెంట్ లో పవన్ కళ్యాణ్ చేసే ప్రసంగం తోడైతే ఇక అంచనాలు మామూలుగా ఉండవు. ాశ్రీంశీ =ఘుం - కోలీవుడ్ సీనియర్ స్టార్స్‌కి తనే హాట్ ఫేవరేట్ హీరో! హరీష్ శంకర్ పవన్‌ను ఈ సినిమాలో ఒక పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా చూపిస్తూనే, ఆయన అసలు సిసలైన మాస్ యాటిట్యూడ్‌ను ఎలా ఎలివేట్ చేశారో ఈ వేడుకలో మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది. సినిమా రిలీజ్ కు ముందు ఫ్యాన్స్ లో పూనకాలు తెప్పించేలా ఒక స్పెషల్ ట్రైలర్ ను కూడా ఇక్కడే విడుదల చేసే ఆలోచనలో టీమ్ ఉంది.



## నిరుడు ఆపరేషన్ సిందూర్..

# నేడు యుద్ధం..

## - ఐపీఎల్ కు షాకే!




నిరుడు పెహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు భారత పర్యటకులపై సాగించిన మారణకాండ అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)పై ప్రభావం పడింది. చరిత్రలో ఎన్నడూలేని విధంగా తొలిసారి లీగ్ ను వాయిదా వేశారు. అయితే, కొద్ది రోజుల్లోనే మళ్లీ షురూ అయింది. ఈ ఏడాది కూడా ఇలాంటి అనుకోని అవాంతరం ఎదురయ్యే ప్రమాదం కనిపిస్తోంది. పశ్చిమాసియాలో కమ్మేసిన యుద్ధ మేఘాలు దీనికి కారణం కానున్నట్లు కనిపిస్తోంది. విమాన సర్వీసులు రద్దు కావడంతో ఇప్పటికే టి20 ప్రపంచ కప్ అనంతరం పలు విదేశీ జట్ల ఆటగాళ్లు తమ సొంత దేశాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడ్డారు. వెస్టిండీస్, దక్షిణాఫ్రికా ఆటగాళ్లు అయితే కోల్ కతాలోనే కొన్ని రోజులు ఉండిపోయారు. వీరు గురువారం సొంత దేశానికి చేరారు. మళ్లీ వాళ్లు ఇప్పుడు తిరిగి భారత్ కు రావాల్సి వస్తోంది. ఇదే సమయంలో ఇంగ్లండ్ ఆటగాళ్లను ముందుగానే పంపించింది అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ). దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు చేలరేగాయి. ఐపీఎల్ ఈ నెల 28 నుంచి మొదలుకానుంది. ఆలోగా ఇజ్రాయెల్-అమెరికాలు ఇరాన్ పై చేపట్టిన యుద్ధం ఆగితే పర్వాలేదు. అటు ఇరాన్ కూడా శాంతించాలి. లేదంటే, ఇంకా ఎన్ని రోజులు కొనసాగుతుందో చెప్పలేం. అదే జరిగితే విదేశీ క్రికెటర్ల రాకపై సందిగ్ధత నెలకొని ఐపీఎల్ కు కష్టాలు ఎదరవుతాయనే అంచనా వ్యక్తం అవుతోంది. ఇదంతా ఎందుకంటే.. విమానాల రాకపోకల్లో ప్రపంచానికి దుబాయ్ ఒక హబ్. అలాంటి ప్రాంతంలోనే ఇప్పుడు యుద్ధం ప్రభావం నెలకొంది. గగన తలాలను మూసివేశారు. మిగిలింది 15 రోజులే.. ఐపీఎల్ లో చాలామంది దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ఆటగాళ్లున్నారు. వీరు ఈ నెల 12 (గురువారం) సొంత దేశాలకు చేరారు. టి20 ప్రపంచ కప్ కోసం భారత్ కు వచ్చి.. యుద్ధం ప్రభావంతోనూ నెల రోజులకు పైగా ఉన్నారు. ఇప్పుడు వీరు కనీసం ఈ నెల 25లోగా అయినా తిరిగి వస్తారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అటు చూస్తే లీగ్ ప్రారంభానికి ఇంకా 15 రోజులే ఉంది. ఇక్కడా గ్యాస్ దెబ్బ.. ప్రపంచాన్ని కలవరపరుస్తున్న గ్యాస్ సంక్షోభం ఐపీఎల్ పైనా పడే చాన్సు కనిపిస్తోంది. యుద్ధం ఆగకపోతే వంట గ్యాస్ రవాణాకు కటకట ఎదురవుతుంది. అలాగైతే, ఐపీఎల్ జట్లకు ఆతిథ్యం భారంగా మారుతుంది. ఈ మేరకు హోటళ్లు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఇప్పటికే విమాన చార్జీల భారం కూడా ఆందోళనకరంగా మారింది.







## సన్‌రైజర్స్ లీడ్స్ ఎక్స్ ఖాతాపై సస్పెన్షన్

ఇంగ్లాండ్ : ఇంగ్లాండ్ వేదికగా జరిగే పరిమిత ఓవర్ల క్రికెట్ టోర్నీ 'ది హండ్రెడ్' లీగ్‌లో పాకిస్తాన్ ఆటగాడు అబ్రార్ అహ్మద్‌ను కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ లీడ్స్ ఫ్రాంచైజీకి ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా అనూహ్యంగా సస్పెన్షన్‌కు గురైంది. పాక్ క్రికెటర్‌ను తీసుకోవడంపై భారత అభిమానులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో .... ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. అయితే, ఖాతా సస్పెన్షన్‌పై ఎక్స్ యాజమాన్యం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ రాలేదు. ఖాతా ఏమైందనేది తెలియరాలేదు. ఫ్యాన్స్ మాత్రం నిన్నటి నుంచి పాక్ ప్లేయర్ కొనుగోలు విషయంపై భారీ స్థాయిలో సన్‌రైజర్స్ లీడ్స్ ఖాతాను టార్గెట్ చేశారు.

## జేమ్స్ కోల్స్‌కు అత్యధిక ధర

### -'ది హండ్రెడ్ లీగ్'లో తొలిసారి వేలం



**లండన్:** హండ్రెడ్ లీగ్ చరిత్రలో తొలిసారి నిర్వహిస్తున్న వేలంలో ఇంగ్లండ్ యువ ఆల్‌రౌండర్ జేమ్స్ కోల్స్ అత్యధిక ధరకు అమ్ముడుపోయాడు. గురువారం జరిగిన వేలంలో కోల్స్‌ను లండన్ స్పిరిట్ ఫ్రాంచైజీ 3.9 లక్షల స్టెర్లింగ్ పౌండ్లు దక్కించుకుంది. ఇది భారత కరెన్సీలో రూ. 4.8 కోట్లు. ఆ తర్వాత అత్యధిక ధర జోర్డన్ కాక్స్‌కు దక్కింది. అతన్ని వెల్ష్‌ఫైర్ ఫ్రాంచైజీ 3 లక్షల పౌండ్లకు (రూ. 3.6 కోట్లు) సొంతం చేసుకుంది. ఇక పాకిస్తాన్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ జాక్‌పాట్ కొట్టాడు. బర్మింగ్హామ్ ఫీనిక్స్ ఫ్రాంచైజీ 1.4 లక్షల స్టెర్లింగ్ పౌండ్లకు (రూ. 1.72 కోట్లు) దక్కించుకుంది. లక్ష పౌండ్ల బేస్ ప్రైజ్ విభాగంలో నిలిచిన తారిక్ కోసం ట్రెంట్ రాకెట్స్ కూడా పోటీపడింది. దీంతో ఈ వేలంలో అమ్ముడుపోయిన తొలి పాకిస్తాన్ ఆటగాడు తారిక్ నిలిచాడు. ఇతనికి ముందు హరీస్ రౌఫ్, షాదాబ్ ఖాన్ వేలానికి వచ్చినా.. వారిని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. పాక్ స్టార్ బౌలర్ షాహీన్ అఫ్రిది వేలం ప్రారంభానికి కొద్ది గంటల ముందు వేలం రేసునుంచి వైదొలిగాడు. హండ్రెడ్ లీగ్‌లో వేలం జరగడం ఇదే తొలిసారి. దీనికి ముందు ఆటగాళ్ల ఎంపిక డ్రాఫ్ట్ పద్ధతిలో జరిగేది.

# అన్నదాత సుఖీభవ మూడో విడత విడుదల

- జిల్లాలో 1.88 లక్షల రైతులకు రూ.108 కోట్లు జమ
- చెరువుల పునరుద్ధరణతో సాగునీరు పెంపు
- రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ప్రభుత్వం
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధి అందాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందులో భాగంగా జిల్లాలో మూడవ విడత కింద జిల్లా లో రూ.1,88,408మంది రైతులకు రూ.108 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి మాసాపేట లోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 2025-26 మూడవ విడత కార్యక్రమంలో పాల్గొని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామం సమీపంలోని మాదాల వారి గూడెంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంభించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని వీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లా రాయలసీమ ప్రాంతంలో కరువు జిల్లాగా ఉందని ప్రతి సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉంటుందని కాబట్టి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన నదుల అనుసంధానం కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని స్వర్ణాంధ్ర - 2047లోని దాదాపు 10 సూత్రాలను ఆధారంగా ప్రాజెక్టు జలధార కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోజుకు సుమారు 20 వేల నుండి 30 వేల వరకు కార్మికులు అందుబాటులో ఉండటంతో చెరువుల పునరుద్ధరణ, ఫీడర్ కాలువల శుభ్రపరిచే పనులు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో దాదాపు 70 వరకు పనులను గుర్తించి, అవసరమైన చోట్ల మెషిన్ల సహాయంతో శుభ్రపరిచే పనులు నిర్వహించారు. ఈ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు బడ్జెట్ కోరలేదని, జిల్లాలో అందుబాటులో ఉన్న నిధులతోనే సుమారు రూ.1 కోటి 70 లక్షల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేశారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రతి మండలంలోని అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో , ఇరిగేషన్ అధికారులు కలిసి చెరువులకు నీరు చేరే విధంగా కార్యాచరణ రూపొందించామని, ఫలితంగా జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకలలో నీరు నిల్వ ఉండే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇటీవల వచ్చిన రెండు సార్లు కురిసిన అకాల వర్షాల కారణంగా కురిసిన వర్షాలను సమర్థవంతంగా నిల్వ చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సాధారణంగా పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించాలంటే వేల కోట్ల రూపాయలు, భూసేకరణ మరియు అనేక సంవత్సరాల సమయం అవసరం అవుతుందని, కానీ తక్కువ వ్యయంతో ఫీడర్ ఛానల్స్ శుభ్రపరిచే కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. గత ఏడాది ఆగస్టు నెలలో జిల్లాలో ఉపరితల జలాలు (గాబతీటుఎవ జెష్వతీ) కేవలం 3 టిఎంసీలుగా ఉండగా, ప్రస్తుతం అవి 14 టిఎంసీలకు పెరిగాయి. అంటే 11 టిఎంసీల పెరుగుదల నమోదైంది. ఒక టిఎంసీ నీటితో సుమారు 10,000 ఎకరాలకు సాగునీరు అందించవచ్చని అంచనా. ఈ లెక్కన లక్ష ఎకరాలకు పైగా సాగుకు నీరు అందే అవకాశం ఏర్పడిందన్నారు. అలాగే భూగర్భ జలాల పరంగా కూడా జిల్లాలో సుమారు 35 టిఎంసీల మేర నీటి నిల్వ పెరిగినట్లు వెల్లడించారు. ఎటువంటి కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించకుండా కేవలం ఫీడర్ ఛానల్స్ శుభ్రపరిచడం ద్వారా ఈ స్థాయి ఫలితాలు సాధించగలిగామని జిల్లా కలెక్టర్ అన్నారు.సాటిలైట్ చిత్రాల ఆధారంగా పరిశీలించినప్పుడు గత సంవత్సరం ఫిబ్రవరి చివరి నాటితో పోలిస్తే ఈ సంవత్సరం ఫిబ్రవరి చివరికి జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకలు వంటి నీటి వనరుల విస్తీర్ణం సుమారు 11,341 ఎకరాలు పెరిగినట్లు తెలిపారు.



ఇదే సమయంలో రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నదాత సుఖీభవ పథకం కింద మూడో విడతగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాలను కలిపి మొత్తం 1 లక్ష 88 వేల మంది రైతులకు సుమారు రూ.108 కోట్ల ఆర్థిక సహాయం విడుదల చేయబడుతోంది. ఇందులో ఈ నియోజకవర్గానికి మాత్రమే రూ.22 కోట్ల రూపాయలు విడుదల అవుతున్నాయి.

ఇప్పటివరకు మొదటి, రెండో, మూడో విడతలను కలిపి ఈ నియోజకవర్గంలోనే సుమారు రూ.75 కోట్ల సహాయం అందించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా మొత్తం రూ.254 కోట్ల రూపాయలు రైతులకు అందించబడినట్లు తెలిపారు. రైతుల ఆర్థిక భారం తగ్గించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు. రైతు సాధికార సంస్థ అన్నమయ్య జిల్లా వారి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనల ను సందర్శించారు. ఈ సందర్భంగా పశు సంవర్థక శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం క్రింద తేది. 16.3.2026 నుండి 29.04.2026 గాలుకుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పోస్టర్ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి, మార్కెటింగ్ యాప్ చైర్మన్ రామ చంద ప్రసాద్, పశు సంవర్థక శాఖ అధికారి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నివాస గృహాన్ని సందర్శించిన పురాతన కట్టడాల ప్రతినిధులు



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నివాస గృహాన్ని పురాతన వారసత్వ చారిత్రక కట్టడాలు ఉన్న నిర్మాణం చేయడానికి ఏర్పడిన ఇన్‌టాక్ సంస్థ ప్రతినిధులు శుక్రవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం మఠాధిపతి శ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారితో సహా మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, కాబోయే మేనేజర్ ప్రసాద్ తో కలిసి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఇల్లును నిర్మాణం ఏ విధంగా జరపాలో సూచనలు తీసుకున్నారు. నివాస గృహం పురాతన అనుభూతి భక్తుల్లో అలాగే ఉండేలా పురాతన వస్తువులతో మ్యూజియం ఏర్పాటు చేస్తూ గృహ నిర్మాణం చేయాలని ఆరు నెలలో పూర్తి నిర్మాణం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని ఇన్‌టాక్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతి సోదరులు శ్రీ దత్తాత్రేయ స్వామి ,శ్రీ వీరంభట్లయ్య స్వామి ఉన్నారు.

## అఖిలభారత రెడ్డి సంఘంలో పలువురి నియామకం




**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** అఖిలభారత రెడ్డి సంఘంలో రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మఠం మండలంలోని పీసీ పల్లె గ్రామానికి చెందిన మండల రైతు విభాగం అధ్యక్షులుగా పాలకొలను అబ్బిరెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడిగా కల్లూరి వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా మేడం రెడ్డి శివ భరత్ రెడ్డి, ఎత్తపు గురువు రెడ్డి, (నర్సిరెడ్డి పల్లె) మండల ప్రధాన కార్యదర్శి సానం కృష్ణారెడ్డి (చౌదరి వారి పల్లె) మండల కార్యదర్శిగా గోడి సుధాకర్ రెడ్డి (పీసీ పల్లె) వీరిని రాష్ట్ర ఉప అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి , బద్వేలు నియోజకవర్గ అధ్యక్షులు ఒంగోలు నరసింహారెడ్డి, బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షుడు బద్వేలి వెంకటసుబ్బారెడ్డి తో కలిసి మండల కేంద్రంలోని యోగి వేమన రెడ్ల సత్రం నందు జరిగిన సమావేశం లో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భం గా రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగెండ్ల వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలోని పేద రెడ్ల అభివృద్ధి కోసం పాటుపడాలని కొత్త కమిటీకి సూచించారు. అలాగే అఖిలభారత రెడ్డి సంఘం అభివృద్ధి కోసం పాటుపడాలని ఆయన వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రెడ్డి సంఘం బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పెంచల్ రెడ్డి, యోగి వేమన అన్నదాన సత్రం మేనేజర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ నిఘా నీడలో అనంతపురం ఆర్టీసీ బస్టాండు

### - డాగ్ స్క్వాడ్ ద్వారావిస్తృతంగా తనిఖీలు



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు... అనంతపురం ఆర్టీసీ బస్టాండులో డాగ్ స్క్వాడ్ ద్వారా స్థానిక మూడవ పట్టణ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం నుండీ తనిఖీలు చేపట్టారు. డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా తనిఖీలు కొనసాగాయి. నార్కోటిక్స్ పసిగట్టడంలో తర్ఫీదు పొందిన టైగర్ జాగిలం ద్వారా విస్తృత తనిఖీలు చేశారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కల్గకుండా ఈ తనిఖీలు కొనసాగాయి. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా లోతుగా చెక్ చేశారు. అనుమానాస్పదులు, వారి లగేజీలను టైగర్ జాగిలం ద్వారా లోతుగా తనిఖీ చేశారు.






## చలివేంద్రాన్ని ప్రారంభించిన కాల్వ భరత్

### - అమృత వాటర్ సేవలు భేష్

**రాయదుర్గం - సూర్య వాస్తవం :** పట్టణంలోని కోతి గుట్ట ఏరియాలో అమృత వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలువ భరత్ హాజరయ్యారు. అనంతరం నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ప్రాంతం అనంతపురం ప్రధాన రోడ్డు రైల్వే గేట్ సమీపంలో చలివేంద్రాన్ని కాలువభారత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలువ భరత్ మాట్లాడుతూ.... రాబోయే రోజుల్లో ఎండ ఉధృక్తతకు ప్రజలు తీవ్రంగా ఇబ్బందు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, అనంతపురం ప్రధాన రోడ్డు రైల్వే గేట్ వేయడంతో ప్రజలు ఎండలో నిస్తాయ స్థితిలో ఉండాల్సి వస్తుందని ఇలాంటి సందర్భంలో అమృత వాటర్ ప్లాంట్ యాజమాని రఘునాథ్ రెడ్డి ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం గర్వకారణం అన్నారు. గతంలో అమృత వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేశారని రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు వారధిగా ఉండాలని కాలువ భరత్ సూచించారు. అనంతరం కాలువ భరత్ చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు తన చేతులు మీదుగా తాగునీరుని అందించారు. అనంతరం అమృత వాటర్ ప్లాంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో కాలువ భరత్ కు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర రెడ్డి, సూర్య వాస్తవం నియోజకవర్గం ఇన్‌ఛార్జి భజంత్రీ లోకనాథముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



## చెల్లెలి జ్ఞాపకార్థం.. విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



**కనేకల్ -సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా కనేకల్ పట్టణంలో మానవత్వాన్ని ప్రతిబింబించే సేవా కార్యక్రమం శుక్రవారం జరిగింది. తన చెల్లెలు సుష్మిత జ్ఞాపకార్థం స్థానిక స్టోర్ డీలర్ యువకుడు నితీష్ విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు.పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినులకు పరీక్ష అట్టాలు మరియు పెన్నులను అందజేశారు. అదే విధంగా జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు కూడా పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నితీష్ తెలిపారు. విద్యార్థులకు చిన్న సహాయం చేయడం ద్వారా తన చెల్లెలి జ్ఞాపకాన్ని నిలబెట్టుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు నితీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన చెల్లెలి జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# సైబర్ దొంగల లింకులతో జాగ్రత్త

**- జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హెచ్చరిక**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైతుల ఖాతాల్లోకి జమ చేసిన 'పీఎం కిసాన్' 'అన్నదాత సుఖీభవ' నిధుల నేపథ్యంలో, అన్నదాతలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు అమాయక రైతులను టార్గెట్ చేసే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు.

**ఎస్పీ ముఖ్య సూచనలు..**

"మీ అకౌంట్లో డబ్బులు పడ్డాయో లేదో చూసుకోండి" లేదా "కేవైసీ అప్‌డేట్ చేయండి" అంటూ వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను పొరపాటున కూడా క్లిక్ చేయవద్దు. మీ బ్యాంక్ ఖాతా నంబర్, ఓటీపీ, పిన్ నంబర్లు ఫోన్ ద్వారా ఎవరికీ చెప్పకండి. బ్యాంక్ అధికారులు ఎప్పుడూ ఫోన్ చేసి మీ ఓటీపీ అడగరని గుర్తుంచుకోండి. ప్రభుత్వ అధికారులమని చెబుతూ ఎవరైనా ఫోన్ చేసి నిధుల విడుదల కోసం రుసుము చెల్లించాలని కోరితే నమ్మవద్దు. "రైతు కష్టార్జితాన్ని కాజేసేందుకు సైబర్ మాయగాళ్లు రకరకాల వేషాల్లో మాటు వేసి ఉంటారు. మీ మొబైల్ ఫోన్ కు వచ్చే తెలియని లింకులపై క్లిక్ చేసి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసుకోవద్దు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే మీ సమీపంలోని బ్యాంక్ కు వెళ్ళండి లేదా సచివాలయ అధికారులను సంప్రదించాలని ఎస్పీ తెలియజేశారు."

ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా www.cyber-crime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా పోలీస్ యంత్రాంగం కోరుతోంది.

# పీఎం విశ్వకర్మ ట్రేడ్ ఫెయిర్ - కమ్ -ఎగ్జిబిషన్

# కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు




**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** ఎమ్మెస్ ఎంఇ - -డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఆఫీస్ విశాఖపట్నం ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల కేంద్రం డిఐసి, డిఆర్‌డిఏ, మెప్మా అన్నమయ్య జిల్లా సహకారంతో మదనపల్లెలో నిర్వహిస్తున్న పీఎం విశ్వకర్మ ట్రేడ్ ఫెయిర్ -- కమ్ -- ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మధుసూదనరావు ప్రారంభించారు. మదనపల్లి పట్టణంలోని శుక్రవారం ఉదయం శివాజీ నగర్, సీటీఎం రోడ్ వద్ద ఉన్న పద్మావతి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌ను జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ప్రారంభించి స్టాళ్లను సందర్శించి కళాకారుల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకం ద్వారా సంప్రదాయ వృత్తుల కళాకారులకు ఆర్థిక, సాంకేతిక సహాయం అందుతుందని తెలిపారు. ఇలాంటి ఎగ్జిబిషన్లు నిర్వహించడం ద్వారా కళాకారుల హస్తకళా ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు పెరిగి వారి జీవనోపాధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. మార్చి 13 నుండి 15 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏర్పాటుచేసిన కు సందర్శించారు. స్టాళ్లు ఏర్పాటు చేసి, వడ్రంగి, స్వర్ణకారులు, శిల్పులు, కుమ్మరి, కమ్మరి, ధోబీలు, బొమ్మల తయారీదారులు, పనిముట్ల తయారీ దారులు, తాళాల తయారీ దారులు, చెప్పుల తయారీదారులు, గంపలు/ చాపలు తయారీదారులు, కొబ్బరి పీచు నేతకారులు, క్షురకులు, పూలదండల తయారీదారులు, చేనేత, చేపల వలల తయారీదారులు వంటి పలు సంప్రదాయ వృత్తులకు చెందిన కళాకారులు పాల్గొన్నారని,ఈ ఎగ్జిబిషన్ ద్వారా హస్తకళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడమే కాకుండా తయారీ దారులు, వ్యాపారులు వినియోగదారులు పరస్పరం ప్రత్యక్షంగా కలుసుకునే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్ డైరెక్టర్ ఏపీ ఏం.ఎస్.ఏం.ఈ, డిసి., ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా పి.లక్ష్మీదేవి, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ నాగేశ్వరరావు, ఆర్ సంజయ్ కుమార్ జాయింట్ డైరెక్టర్ ఎం.ఎస్.ఎం.మీ డిఎఫ్ఓ విశాఖపట్నం, ఎల్డిఎం జి.ఆంజనేయులు, టౌన్ బ్యాంక్ చైర్మన్ విద్యాసాగర్, డాక్టర్ రాటకొండ గురు ప్రసాద్ కరస్పాండెంట్ అండ్ మెంబర్ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి, పవన్ కుమార్ డైరెక్టర్ ఆర్.ఎస్.ఈ.టి.ఐ. ఎం నాగార్జున సీనియర్ మేనేజర్ ఐపిపిబి, విజయ్ విహారి డిప్యూటీ డెవలప్మెంట్ మేనేజర్ నాబార్డ్, తదితర సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## లింగాల మండలంలో అగ్నిప్రమాదం

**- రూ. 3 లక్షల అరటి పంటను కాపాడిన అగ్నిమాపక సిబ్బంది**



**లింగాల క్రైమ్ - సూర్య వాస్తవం:** లింగాల మండల పరిధిలోని ఇంటి ఓబాయపల్లె గ్రామంలో శుక్రవారం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో పాక్షిక పంట నష్టం ఏర్పడడం జరిగిందని ఫైర్ సిబ్బంది పేర్కొన్నారు. వివరాలలోకి వెళితే పి.గంగాధర్ రెడ్డి కి చెందిన అరటి తోటలో మంటలు చెలరేగడంతో సుమారు రూ.50,000 విలువైన పంట నష్టం వాటిల్లగా సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బంది మంటలు చెలరేగిన సమాచారం అందిన వెంటనే పులివెందుల అగ్నిమాపక కేంద్ర సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు మరింత వ్యాపించకుండా సకాలంలో చర్యలు తీసుకోవడంతో తోటలోని సుమారు రూ.3,00,000 విలువైన మిగిలిన పంట సురక్షితంగా నిలవడం జరిగిందని అగ్నిమాపక సిబ్బంది సమయస్ఫూర్తిని స్థానిక రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి భారత భావి పౌరులు

**- శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ మహోత్సవం**




**పామిడి - సూర్య వాస్తవం:** స్థానిక పట్టణంలో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాల లో సీఈవో సంతోష్ రెడ్డి,డైరెక్టర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం శుక్రవారం పామిడి శ్రీ చైతన్య పాఠశాల లో సరస్వతీ పూజ మహోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ పూజా కార్యక్రమానికి పాఠశాల పదో తరగతి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల సీఈఓ సంతోష్ రెడ్డి ,డైరెక్టర్ రమణారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం అనే రెండు రెక్కలను ఉపయోగించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం కోసం విద్యార్థులు శ్రమించాల్సి ఉంటుందని తెలిపారు. మొబైల్ జీవితంలో భాగమైందని, మంచి పనుల కోసం పరిమితిమేర దానిని వినియోగించుకుంటే జీవితం బాగుంటుందని సూచించారు. విద్యార్థులు, యువత భావిభారత నిర్మాతలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి జీవితానికి బాటలు వేసుకోవాలనిపిలుపునిచ్చారు అనంతరం సరస్వతి పూజ చేయించబడిన విద్యార్థుల హాల్ టికెట్స్, పెన్నులు సెట్లనువిద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల చేత విద్యార్థులకు అందజేశారు.

## గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న ముగి జ్యోతి




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీలోని శ్రీరామ పురానికి చెందిన వెంకటరమణ కుమార్తె ముగి జ్యోతి ఎంఎస్‌సి పీజీలో (మెటీరియల్ సైన్స్ అండ్ నానో టెక్నాలజి)లో పట్టా పొంది శుక్రవారం కడప యోగి వేమన యూనివర్సిటీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు.ఈ సందర్భంగా జ్యోతి లక్కిరెడ్డిపల్లి లోని ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుకొని అలాగే కడప నాగార్జున డిగ్రీ కాలేజీలో డిగ్రీ పట్టా పొంది యోగి వేమన యూని వర్సిటీలో పీజీలో చేరి మెటీరియల్ సైన్స్ అండ్ నానో టెక్నాలజీలో పట్టా పొందారు.ఈ కార్యక్రమంలో కడప యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ మరమ్మతుల కారణంగా తాత్కాలిక విద్యుత్ అంతరాయం

**వేంపల్లె - సూర్య వాస్తవం :** శనివారం వేంపల్లె సబ్‌స్టేషన్లో మెయింటినెన్స్ మరమ్మతులు కారణంగా విద్యుత్ తాత్కాలిక అంతరాయం కలుగుతుందని ఏ ఈ తెలిపారు. ఉదయం8.00 గంటల నుండి సబ్‌స్టేషన్ మెయింటినెన్స్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 11.00 గంటల వరకు ఈ ఏరియాలలో గాజులపేట, కడప రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, గవర్నమెంట్ హాస్పిటల్, బాయ్స్ హై స్కూల్, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్,గాంధీ రోడ్డు,చైతన్య స్కూలు, ఉషాకిరణ్ స్కూలు,రిజిస్టర్ ఆఫీస్, టిటిడి కళ్యాణ మండపం, ఆర్ అండ్ బి బంగ్లా,కాపు వీధి,పాతపేట, ఓల్డ్ మార్కెట్, అమ్మవారి శాల వీధి, బొడ్డుచావిడి, బిడాల మిట్ట ఎమ్మార్వో ఆఫీస్, ఎండిఓ ఆఫీస్ ఈ ఏరియాలలో కరెంటు ఉండదు ముందస్తు సమాచారం కోసం ప్రజలకు తెలియజేస్తున్నాం అని తెలిపారు.



## కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలి

**- పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ**



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** సింహాద్రిపురం హైస్కూల్‌లోలి పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించ బడింది. ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మార్గదర్శ కత్వంలో భూమిరెడ్డి ఉమాదేవి విద్యార్థులకు పెన్నులు మరియు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.10,000 నగదు అందజేస్తామని ప్రకటించారు. కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను తప్పనిసరిగా చెల్లించాలి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను తప్పకుండా చెల్లించాలని ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లిలోని అన్ని వార్డులను ఆయన పరిశీలించి ఇంటి పన్ను తప్పనిసరిగా చెల్లించాలని ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా మార్చి నెల ఆఖరిలోపు ప్రతి ఒక్కరు తమ ఇంటి పన్నులు చెల్లించాలని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా గతంలో ఉన్న పాత బకాయిలు కూడా మార్చి ఆఖరులోపు చెల్లించాలన్నారు.

## గ్యాస్ గోదాములను తనిఖీ చేసిన ఎన్ఫోర్స్మెంట్ డిటి

**బ్లాక్ మార్కెట్కు తరలిస్తే ఉపేక్షించేది లేదు**





**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందులలో గ్యాస్ అందక వినియోగదారులు గత మూడు రోజుల నుంచి ఇబ్బందులకు గురవుతున్నారు. హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ వద్ద మూడు రోజులుగా వినియోగదారులు బారులు తీరి క్యూ లైన్ లో నిలబడిన ఫలితం శూన్యమని వినయదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ బుక్ చేస్తే గ్యాస్ డెలివరీ అయినట్టు ఓటిపి వచ్చిందే కానీ అక్కడికి వెళ్తే గ్యాస్ ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు రావాల్సిన గ్యాస్ బండ ఎక్కడ పోయిందని వారు ఏజెన్సీ వారిని నిలదీసిన పలికేనాథుడే లేరని వారంటున్నారు. గత మూడు రోజులుగా ఇబ్బందులకు గురవుతూ ఉంటే అధికారులు ఇటువైపే రాలేదని వారు వాపోతున్నారు. మాకు వచ్చిన గ్యాస్ బండలను ఎక్కువ రేటుకు హోటళ్లకు అమ్ము కుంటు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాకు వచ్చిన గ్యాస్ బండ గోదాంలో ఉంటే ఎందుకు ఎత్తించలేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల ఎన్ఫోర్స్మెంట్ డీటీ సుధీర్, ఆర్ ఐషేక్షావలి, స్వామిలు శుక్రవారం కడప రోడ్డు పాలకేంద్రం సమీపంలో ఉన్న గ్యాస్ గోదామును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా డిటి మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందవద్దని మీకు సక్రమంగా గ్యాస్ అందజేస్తామని ఆయన అన్నారు. గ్యాస్ ఏజెన్సీ వారు బ్లాక్ మార్కెట్కు తరలిస్తే ఉపేక్షించేది లేదన్నారు. హోటల్లు దుకాణాలు యజమానులు డొమెస్టిక్ సిలిండర్లు వాడకుండా, కమర్షియల్ సిలిండర్లు వాడాలన్నారు. దాడులు జరిపినప్పుడు డొమెస్టిక్ సిలిండర్లు దొరికితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు ఉంటాయన్నారు.